# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక : 272 | హైదరాబాద్ | సోమవారం 17- 02 - 2025 | పేజీలు - 6 | వెల.4/-


# అధికారులూ.. తప్పు!



- ఒక్కత ప్పు చేయమంటే.. 3 తప్పులు చేద్దామనే అధికారులను చూస్తున్నా
- సమాజానికి ఇది మంచిది కాదు
- ఐఏఎస్ అధికారులు మంచి, చెడు చెప్పాలి
- వారి పనితీరుపై ఏమాత్రం సంతృప్తిగా లేను
- ఏసీ గదులకే పరిమితం అవుతున్నారు
- ప్రజల వద్దకు వెళ్తేనే సమస్యలు తెలుస్తాయి
- మాజీ ఐఏఎస్ పుస్తకావిష్కరణలో సీఎం

ప్రభుత్వ అధికారుల వ్యవహార శైలిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అ?ధికారులు మంచీ చెడులపై సలహా చెప్పేవిధంగా ఉండాలని, రాజకీయ నేతలు ఇస్తున్న ఆదేశాల్లో తప్పొప్పులను ఎత్తి చూపాలని అన్నారు. కానీ, నేటి అధికారుల్లో ఈ వైఖరి కరువైందని, ఒక త ప్పు చేయమంటే.. మూడు తప్పులు చేద్దామనే అధికారులను చూస్తున్నానని వ్యాఖ్యానించారు. సమాజానికి ఇది మంచిది కాదన్నారు. ఆదివారం మాజీ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణనాయుడు రచించిన 'లైఫ్ ఆఫ్ ఎ కర్మయోగి' పుస్తకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత అధికారుల వ్యవహారశైలి పట్ల తాను ఏమాత్రం సంతోషంగా లేనన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఏసీ గదుల నుంచి బయటకు రావడం మానేశారని, ఏసీ అనేది జబ్బేమోననిపిస్తోందని అన్నారు. అధికారులు ప్రజల వద్దకు వెళ్లినప్పుడే ప్రజా సమస్యలు అర్థమవుతాయని, ఆఫీసుల్లో కూర్చుంటే ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రారంభమైన తన రాజకీయ పయనంలో చాలావరకు ప్రతిపక్షంలోనే ఉన్నానని, అప్పట్లో జిల్లా కలెక్టర్లు మారుమూల ప్రాంతాల్లో పర్యటించి ఆయా గ్రామాల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేవారని తెలిపారు.



# ఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట

- 18కి చేరిన మృతుల సంఖ్య
- కుంభమేళాకు వెళ్లే ప్రయాణీకులు పోటెత్తడంతో రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట
- మృతులలో 10 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు
- 14, 15వ ఫ్లాట్ ఫాంపై ఈ దుర్ఘటన
- మృతి చెందిన కుటుంబాలకు రైల్వే శాఖ రూ.10 లక్షలు ,తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.1 లక్ష పరిహారం
- మెరుగైన వైద్య సహాయం అందించాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఆదేశం
- ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 15 మంది మరణించడం పట్ల ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం

## మారిషస్ మాజీ ప్రధాని జగన్నాథ్ అరెస్ట్

పోర్ట్ లోయిస్, ఫిబ్రవరి16: మారిషస్ మాజీ ప్రధాని ప్రవింద్ జగన్నాథ్‌ను మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ చేశారు. ఆయన నివాసాలు, కార్యాలయలపై ఆ దేశ ఆర్థిక నేరాల కమిషన్ సోదాలు జరిపి కీలక పత్రాలను, ఖరీదైన గడియారాలు, వివిధ దేశాలకు చెందిన కరెన్సీని స్వాధీనం చేసుకుంది. జగన్నాథ్ భార్య కోబితను కూడా అరెస్ట్ చేశారు. 2017 నుంచి 2024 వరకు ఆయన ప్రధానిగా కొనసాగారు. 2024లో జగన్నాథ్ రాజీనామా చేశాక నవీన్ రామ్‌గులామ్ నూతన ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. జగన్నాథ్ హయాంలో కుదిరిన ఆర్థిక ఒప్పందాల్లో ఆర్థిక అవకతవకలు జరిగాయంటూ కొత్త ప్రధాని దర్యాప్తునకు ఆదేశించారు.



## భారత ఎన్నికల్లో అమెరికా జోక్యం!

- దేశంలో ఓటింగ్ పెంచేందుకు 21 మిలియన్ డాలర్ల అమెరికా నిధులు
- వాటిని నిలిపివేస్తున్నట్టు డోజ్ విభాగం ప్రకటన
- దేశ ఎన్నికల్లో బయటి శక్తులు జోక్యం చేసుకోవడమేనన్న బీజేపీ

వాషింగ్టన్, ఫిబ్రవరి 16: మన దేశ ఎన్నికల ప్రక్రియలో అమెరికా జోక్యం చేసుకునేందుకు యత్నించిందా? దేశంలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు మునుపటి బైడెన్ సర్కారు 21 మిలియన్ డాలర్లు కేటాయించడం, తాజాగా ట్రంప్ సర్కారు వాటిని నిలిపివేయడం చర్చనీయాంశంగా మారింది.



## ఏపీ ఇష్టారాజ్యం.. కాంగ్రెస్ చోద్యం

- యథేచ్ఛగా కృష్ణా జలాలు తరలుతున్నా కన్నెత్తి చూడని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం
- సాగర్ కుడికాలువ ద్వారా 646 టీఎంసీలను ఏపీ అక్రమంగా మళ్లిస్తున్నా చలనం లేదు
- నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడ్డ తెలంగాణను హస్తం పార్టీ ముంచుతున్నది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యథేచ్ఛగా తరలించుకుపోతుంటే తెలంగాణలోని కాంగ్రెస్ సర్కారు చోద్యం చూస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. మూడు నెలలుగా సాగర్ కుడికాలువ ద్వారా 646 టీఎంసీలను ఏపీ అక్రమంగా మళ్లిస్తుంటే రేవంత్ ప్రభుత్వంలో చలనంలేకపోవడం విడ్డూరమని మండిపడ్డారు.

# 7 లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తున్నాం!

- 4 లక్షల మందికి ఉపాధి కల్పించనున్నాం
- రాష్ట్రమంతా స్కిల్ సెంటర్లు పెడుతున్నాం
- త్వరలో మెగా డీఎస్సీ ప్రకటించనున్నాం
- కూటమి ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలివీ
- వీటిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనది
- కలిసికట్టుగా పనిచేసి కూటమిని గెలిపించండి
- ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు సీఎం దిశానిర్దేశం



రాష్ట్రానికి సుమారు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి, 4 లక్షల మందికి ఉపాధి కల్పించనున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రమంతా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు పెడుతున్నామని, త్వరలో మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నామని తెలిపారు. ఇవన్నీ 8 నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమాలని, వీటిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించేలా నాయకులంతా సమష్టిగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో ఆదివారం సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'ప్రతి ఎన్నికా మనకు పరీక్షవంటిదే. మూడు పార్టీల అభ్యర్థులు కలిసికట్టుగా పనిచేయాలి. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుంటూ ఓటర్లను చైతన్యపర్చాలి. ఐదేళ్ల విధ్వంసపాలనలో గాడితప్పిన వ్యవస్థలను గాడిలో పెట్టి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నాం' అన్నారు. ఎన్నికలకు 10 రోజుల సమయం మాత్రమే ఉందని, మూడు పార్టీల నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియామావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పనిచేయాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కన్నా ఈ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ మెరుగ్గా ఉండాలన్నారు.

## అమెరికా అండ లేకుంటే.. ఉక్రెయిన్ మనుగడ కష్టమే!



- ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్య
- ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు మరో వారం రోజుల్లో మూడేళ్లు పూర్తి
- 18వజి భూభాగం కోల్పోయిన ఉక్రెయిన్
- రష్యా భూభాగంలో కొంత మేర ఆక్రమణ
- అమెరికా, యూరప్ దేశాల మద్దతుతో
- మూడేళ్లుగా రష్యా సేనలకు ముప్పుతిప్పలు
- ట్రంప్ అధ్యక్షుడయ్యాక మారిన పరిస్థితి
- 'సాయం' అందించాలంటే ఉక్రెయిన్‌లోని సగం ఖనిజ నిక్షేపాలు రాసివ్వాలని షరతు
- ట్రంప్‌పై ఆశలు పెట్టుకోలేమన్న జెలెన్‌స్కీ
- 'ఆర్మీ ఆఫ్ యూరప్' ఏర్పాటుకు పిలుపు

"అమెరికా అండ లేకపోతే.. రష్యా దాడులను ఎదుర్కొని ఉక్రెయిన్ మనుగడ సాగించే అవకాశాలు చాలా తక్కువ. బహుశా అది చాలా చాలా చాలా కష్టం"

# అధికారులూ.. తప్పు!

ఇప్పటికీ తాను గ్రామాలకు వెళ్లినప్పుడు.. ఎప్పుడో 20 ఏళ్ల క్రితం తమ గ్రామానికి వచ్చిన కలెక్టర్ గురించి అక్కడి ప్రజలు గుర్తు చేస్తుంటారని చెప్పారు. దీనిని బట్టి నాటి అధికారులు ప్రజలతో ఎలా ఉన్నారో, ఎలాంటి ముద్ర వేసుకున్నారో నేటి అధికారులు తెలుసుకోవాలని సూచించారు. గతంలో అధికారులు.. రాజకీయ నాయకులు ఏదైనా విషయాన్ని ప్రస్తావించినప్పుడు అందులోని లోటుపాట్లను, దాని వల్ల వచ్చే నష్టాన్ని చెప్పేవారని సీఎం రేవంత్ అన్నారు. చట్టవిరుద్ధంగా వెళితే భవిష్యత్తులో తలెత్తే సమస్యను వివరించేవారని, నాయకులను అప్రమత్తం చేస్తూ.. జరగబోయే పరిణామాలను గుర్తుచేసే వారని తెలిపారు. కానీ, ఈ రోజుల్లో అలా చెప్పడం తగ్గిపోయిందన్నారు. "ఇందుకు కారణమేంటో నాకు తెలియదు. కానీ, పొలిటికల్ ఎగ్జిక్యూటివ్‌ను సంతోష పెట్టాలనో లేక తనకు తాను సంతోషపడాలనో.. రాజకీయ నాయకులు తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్నీ అమలు చేస్తున్నారని అనుకుంటున్నా" అని రేవంత్ అన్నారు. ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ, వారి చదువు, అనుభవం వేర్వేరు కావచ్చునని, ఏమీ చదువుకోని వారికి విద్యాశాఖను కూడా ఇవ్వవచ్చని, పొలిటికల్ ఎగ్జిక్యూటివ్ జాబ్‌కు, వారి చదువుకు ఏమాత్రం సంబంధం ఉండదని పేర్కొన్నారు. అందుకే తమకు అవగాహన కల్పించడానికి సెక్రటేరియట్ బిజినెస్ రూల్స్ ప్రకారం అధికారులు అవసరమవుతారని తెలిపారు. వారు ఏ ఫైలు వచ్చినా.. అందులోని తప్పొప్పులను తమకు వివరించాలని అన్నారు.

**అలాంటి వారికి తప్పక గుర్తింపు ఉంటుంది..**

నిబద్ధత కలిగిన అధికారులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని సీఎం పేర్కొన్నారు. పేదలకు సాయం చేయాలన్న ఆలోచన అధికారులకు ఉండాలని, అలాంటివారే ప్రజల మనసులో నిలిచిపోతారని చెప్పారు. ఆ దిశగా రాష్ట్రంలోని అధికారులు దృష్టి సారించాలని తాను కోరుకుంటున్నానన్నారు. కలెక్టర్లు, ఎస్పీలను తరచూ మాజీ అధికారులతో సదస్సుల ద్వారా కలుసుకునే అవకాశం కల్పించాలని సీఎస్ శాంతికుమారికి సూచించారు. గోపాలకృష్ణనాయుడు తన ఆరు దశాబ్దాల అనుభవాన్ని గ్రంథ రూపంలో నిక్షిప్తం చేయడం పెద్ద టాస్క్ అని ప్రశంసించారు. దేన్నయినా కొనవచ్చునని, అనుభవాన్ని మాత్రం కొనలేమని పేర్కొన్నారు. సివిల్ సర్వెంట్లందరికీ ఈ పుస్తకం దిక్సూచిగా ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శంకరన్, మన్మోహన్‌సింగ్, శేషన్‌లను గుర్తుకుతెచ్చుకోవాలని సీఎం సూచించారు. నిబద్ధతతో పనిచేసిన గొప్ప అ?ధికారి శంకరన్ కాగా, పారదర్శక ఎన్నికల నిర్వహణకు కృషి చేసిన వ్యక్తి శేషన్ అని అన్నారు. దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తి మన్మోహన్‌సింగ్ అని కొనియాడారు. అలాంటి సివిల్ సర్వెంట్ల అనుభవాల నుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు.

# ఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట

న్యూఢిల్లీ: రైల్వే స్టేషన్ లో పెను విషాదం చోటు చేసుకుంది. కుంభమేళా కు వెళ్లే ప్రయాణీకులు పోటెత్తడంతో రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట జరిగి 18 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు. మృతులలో 10 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. 14, 15వ ప్లాట్ ఫాంపై ఈ దుర్ఘటన జరిగింది. 14 వ నెంబర్ ప్లాట్ ఫాంపై ప్రయోగరాజ్ ఎక్స్ ప్రెస్ నిలిచి ఉండడంతో మహా కుంభమేళాకు వెళ్లే భక్తులు అక్కడికి చేరుకున్నారు. స్వతంత్ర సేనాని ఎక్స్ ప్రెస్, భువనేశ్వరి రాజధాని ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణీకులు 12, 13, 14 ప్లాట్ ఫాంపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగి తొక్కిసలాటకు దారి తీసినట్లు తెలుస్తోంది.

**కుటుంబాలకు పరిహారం**

రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు రైల్వే శాఖ రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.1 లక్ష పరిహారం ఇవ్వనున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. కాగా పలువురు క్షతగాత్రులు హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా డాక్టర్లు, అధికారులకు ఆదేశించారు. ఘటనపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించామని తెలిపారు. ఘటన జరిగిన సమయంలో భద్రతా సిబ్బంది ఎవరూ లేరని ప్రత్యక్ష సాక్షులు ఆరోపించారు. రెండు రైళ్లు ఆలస్యంగా రావడం, 15%-%20 నిమిషాల్లోనే ప్రయాణికులు పెద్దఎత్తున ప్లాట్‌ఫాంపైకి తోసుకురావడంతోనే తొక్కిసలాట జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..**

ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 15 మంది మరణించడం పట్ల ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తన హృదయాన్ని కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు, ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాకు ఇంకా భారీ సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో.. కుంభమేళాను మరికొన్ని రోజుల పాటు పొడిగించాలని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. కుంభమేళాలో భాగంగా ఇప్పటివరకు 50 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ ప్రభుత్వం తెలిపింది.

# అమెరికా అండ లేకుంటే.. ఉక్రెయిన్ మనుగడ కష్టమే!

..పిచుక మీద బ్రహ్మాస్త్రంలా తమ దేశం మీద దండయాత్రకు దిగిన అంత పెద్ద రష్యానూ మూడేళ్లుగా నిలువరించి వీరోచిత పోరాటం చేస్తున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమీర్ జెలెన్‌స్కీ తాజాగా చేసిన వ్యాఖ్యలివి! అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధికారపగ్గాలు అందుకున్న ట్రంప్.. పుతిన్‌కు ఫోన్ చేసి గంటన్నర సేపు మాట్లాడిన తర్వాత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన స్వరంలో కనిపించిన నిర్వేదం ఇది!! ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రకటించి వచ్చే సోమవారానికి (ఫిబ్రవరి 24) నిండా మూడు సంవత్సరాలు. 2022 ఫిబ్రవరి 24న రష్యా దండయాత్ర మొదలైన సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌ను రష్యా సులభంగా ఓడించేస్తుందని చాలా మంది భావించారు. కానీ.. అమెరికా, యూరప్ దేశాల సహకారంతో ఉక్రెయిన్ తన పోరాటాన్ని కొనసాగిస్తూ వస్తోంది. ఒక దశలో రష్యన్ యుద్ధట్యాంకులను, నల్ల సముద్రంలో రష్యా యుద్ధనౌకలను సైతం డ్రోన్లు, పాశ్చాత్య దేశాలు అందించిన క్షిపణుల సాయంతో నాశనం చేసి తీవ్ర నష్టం కలిగించింది. అంతేనా.. ఉక్రెయిన్ సైనికులు రష్యాకు చెందిన దాదాపు 1500 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని సైతం ఆక్రమించగలిగారు. కానీ అదే సమయంలో రష్యా ఉక్రెయిన్ భూభాగాన్ని గణనీయంగా ఆక్రమించుకోగలిగింది. ముఖ్యంగా ఉక్రెయిన్ తూర్పు భాగంలోని డోన్‌బాస, కురఖోవ్‌ను ఆక్రమించి ఈశాన్యభాగంలోని పోక్రోవ్‌స్క్ దిశగా రష్యన్ సేనలు కదులుతున్నాయి. అటు దక్షిణాదిన ఇప్పటికే తమ భూభాగంలో విలీనం చేసుకున్నట్టుగా ప్రకటించిన ఖెర్సన్, జాపొరిజియా, లుహాన్స్క్, డొనెట్స్క్ ప్రాంతాల్లో రష్యా మార్షల్ లా కూడా విధించింది. మొత్తమ్మీద ఈ యుద్ధం మొదలైనప్పటి నుంచి రష్యా తొలి ఆరు నెలల్లో 1,19,000 చదరపు కిలోమీటర్ల మేర ఉక్రెయిన్ భూభాగాన్ని ఆక్రమించిందని అంచనా. 2022కు ముందు ఆక్రమించుకున్న (క్రిమియా, డొనెట్స్క్, లుహాన్స్క్‌లోని కొన్ని ప్రాంతాలు) భూభాగం 42 వేల చదరపు కిలోమీటర్లను కూడా కలుపుకొంటే 1,61,000 చదరపు కిలోమీటర్లు అవుతుంది. ఇది ఉక్రెయిన్ భూభాగంలో దాదాపు 27 శాతం. అయితే, ఆ తర్వాత వీరోచితంగా పోరాడిన ఉక్రెయిన్.. రష్యా ఆక్రమించుకున్న భూమిలో 74,443 చదరపు కిలోమీటర్ల మేర వెనక్కి తీసుకోగలిగింది. అయినప్పటికీ ఉక్రెయిన్ భూభాగంలో 18 శాతం ఇప్పటికీ రష్యా అధీనంలోనే ఉంది. అంతేకాదు.. కర్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ ఆక్రమించిన తమ భూభాగంలో 40 శాతం దాకా తిరిగి స్వాధీనం చేసుకోగలిగింది. కానీ, ఈ క్రమంలో ఆరున్నర లక్షల మందికిపైగా రష్యన్ సైనికులు ఈ యుద్ధంలో చనిపోయారని ఉక్రెయిన్ చెబుతోంది. తనకున్న అపార వనరులు, ఆయుధ సంపత్తి దృష్ట్యా.. చిట్టెలుకలాంటి ఉక్రెయిన్‌పై గెలవడానికి రష్యా ఇంత ఆపసోపాలు పడుతోందంటే, పూర్తిగా గెలవలేకపోతోందంటే.. అమెరికా, యూరప్ దేశాల మద్దతే అందుకు కారణం. ఆయా దేశాలన్నీ కలిపి ఇప్పటిదాకా ఉక్రెయిన్‌కు ఆర్థికంగా, ఆయుధపరంగా అందించిన సాయం విలువ దాదాపు రూ.25 లక్షల కోట్లు. అందులో దాదాపు రూ.5.7 లక్షల కోట్ల సాయం అమెరికా నుంచే అందింది.

**ట్రంప్ వచ్చాక మారిందేంటి?**

ఇన్నాళ్లుగా యూరప్ దేశాలతోపాటు తమకు అండగా ఉన్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఎన్నికల్లో ఓటమిపాలు కావడం ఉక్రెయిన్‌కు పెద్ద దెబ్బే! ఎందుకంటే.. బైడెన్ హయాంలో ఉక్రెయిన్‌కు అమెరికా.. ఆర్థికంగా గానీ, ఆయుధాల రూపంలోగానీ అందించిన సాయం అపారం. శతఘ్నులు, రాకెట్ అమ్యూనిషన్, యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ మిసైల్స్, ఏరియల్ బాంబులను ఉక్రెయిన్‌కు అమెరికా పెద్ద ఎత్తున సరఫరా చేసింది. రెండు ఎఫ్-16 యుద్ధవిమానాలను సైతం గత ఏడాది ఆగస్టులో ఉక్రెయిన్‌కు అమెరికా పంపించింది. ఇలా.. యుద్ధం మొదలైన 2022 ఫిబ్రవరి 24 నుంచి 2025 జనవరి 9 దాకా.. అమెరికా ఉక్రెయిన్‌కు అందించిన సాయం విలువ అక్షరాలా దాదాపుగా రూ.5.7 లక్షల కోట్లు. దిగిపోయే ముందు కూడా బైడెన్ ఉక్రెయిన్‌కు 500 మిలియన్ డాలర్ల ప్యాకేజీ ఇవ్వడానికి ఆమోదం తెలిపారు. ముందుగా చేసిన కేటాయింపుల ప్రకారం మరో 2.25 బిలియన్ డాలర్ల సాయం అమెరికా నుంచి ఉక్రెయిన్‌కు అందాల్సి ఉంది. కానీ.. ట్రంప్ వచ్చాక పరిస్థితి మారింది. పుతిన్‌తో గంటన్నరసేపు మాట్లాడిన ట్రంప్.. నాటోలో ఉక్రెయిన్‌ను చేర్చుకోవడం ప్రాక్టికల్‌గా సాధ్యమయ్యే పని కాదని, యుద్ధంలో పోగొట్టుకున్న భూభాగం మొత్తాన్నీ ఉక్రెయిన్ తిరిగి పొందే అవకాశాలు లేవని వ్యాఖ్యానించారు. బైడెన్ హయాంలో అందించిన మద్దతును కొనసాగించాలంటే.. ఉక్రెయిన్‌లో ఉన్న అత్యంత అరుదైన ఖనిజ నిక్షేపాల్లో 500 బిలియన్ డాలర్ల విలువకు సమానమైన జిర్కోనియం, గాలియం వంటి ఖనిజాలను అమెరికాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ, జెలెన్‌స్కీ అందుకు ఒప్పుకోవట్లేదు. ఒకవేళ ట్రంప్ గనక ఇదే ధోరణిలో వ్యవహరించి బైడెన్ తరహాలో సైనిక సాయాన్ని కొనసాగించకపోతే.. ఉక్రెయిన్ ఈ యుద్ధాన్ని నాలుగు నుంచి ఆరు వారాలకు మించి కొనసాగించలేకపోవచ్చని రక్షణ రంగ నిపుణుల అంచనా. అందుకే.. అమెరికా మద్దతు లేకుంటే ఉక్రెయిన్ మనుగడ కష్టమన్న వాస్తవాన్ని జెలెన్‌స్కీ బహిరంగంగా చెప్పారు!!

**అమెరికాపై ఆశ లేదు!**

డొనాల్డ్ ట్రంప్ హయాంలోని అమెరికాపై యూరప్ ఖండం ఇక ఆశలు పెట్టుకోకూడదని.. తనను తాను రక్షించుకోవడానికి యూరప్ దేశాలు ఇక సొంత సైన్యాన్ని (యూరోపియన్ ఆర్మీ) ఏర్పాటు చేసుకోవాలని జెలెన్‌స్కీ పిలుపునిచ్చారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం వ్యవహారంలో ట్రంప్ యూరప్ దేశాలకు ఒక్క మాట కూడా చెప్పకుండా కొద్దిరోజుల క్రితం పుతిన్‌కు ఫోన్ చేసి గంటన్నరసేపు మాట్లాడడం.. ఆ తర్వాత నుంచి ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తుండడం వంటి పరిణామాల నేపథ్యంలో జెలెన్‌స్కీ ఈ పిలుపునిచ్చారు. "మనం నిజాయతీగా మాట్లాడుకుందాం. యూరప్ భద్రతకు ప్రమాదకరంగా పరిణమించే అంశాల్లో సాయం చేయడానికి అమెరికా నో చెప్పవచ్చు. కాబట్టి, యూరప్ సాయుధ దళాల ఏర్పాటుకు ఇదే సరైన సమయమని నేను బలంగా నమ్ముతున్నాను" అని ఆయన పేర్కొన్నారు. అంతేకాదు.. ఉక్రెయిన్‌కు చోటు లేకుండా, తమ వెనకాల జరిగే ఒప్పందాలను తాము ఎన్నటికీ ఒప్పుకోబోమని ఆయన తేల్చిచెప్పారు. "ఉక్రెయిన్ లేకుండా ఉక్రెయిన్‌పై ఎలాంటి నిర్ణయాలూ తీసుకోలేరు. యూరప్ (ప్రాతినిధ్యం) లేకుండా యూర్‌పపై ఎలాంటి నిర్ణయాలూ తీసుకోలేరు" అని స్పష్టం చేశారు. నిజానికి యూరప్ దేశాలు కూడా ట్రంప్ తీరుతో ఇప్పటికే అప్రమత్తమయ్యాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ నేతృత్వంలో పలు దేశాలు భేటీ అయి ఈ అంశంపై చర్చించాయి. త్వరలో సౌదీఅరేబియాలో రష్యా-ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య శాంతి చర్చలు ఏర్పాటు చేయనున్నట్టు ట్రంప్ యంత్రాంగంలోని సీనియర్ అధికారులు ప్రకటించడం... తమ ప్రమేయం ఏమీ లేకుండా శాంతి చర్చలు జరగడం యూరప్ దేశాలకు మింగుడుపడట్లేదు.

# ఏపీ ఇష్టారాజ్యం.. కాంగ్రెస్ చోద్యం

కేసీఆర్ హయాంలో కృష్ణ, గోదావరి నదీజలాలను మళ్లించి తెలంగాణలోని బీడు భూములను సస్యశ్యామలం చేశామని ఆదివారం ఎక్స్ వేదికగా గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ ఏడాది పాలనలో పంటపొలాలను ఎండబెట్టిందని విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడ్డ తెలంగాణను హస్తం పార్టీ నిండా ముంచుతున్నదని దుయ్యబట్టారు. వచ్చే వేసవిలో ఎదురయ్యే తాగు, సాగునీటి సమస్యలపై దృష్టిపెట్టకుండా ముఖ్యమంత్రి ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. సాగర్, శ్రీశైలం నుంచి ఏపీ నీటి చౌర్యానికి పాల్పడుతున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని, ప్రాజెక్టుల్లో నీళ్లు అడుగంటి పంట పొలాలు ఎండుతున్నా నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

టెక్ ఇన్నోవేషన్ సమ్మిట్‌కు కేటీఆర్‌కు ఆహ్వానం కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. బెంగళూరులో నిర్వహించే 'టెక్ అండ్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025'కు ముఖ్యఅతిథిగా హాజరై కీలక ప్రసంగం చేయాలని ఆహ్వానం అందింది. ఈనెల 27, 28న 'ఎంట్రప్రెన్యూర్ ఇండియా' ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనున్నది. సదస్సు తొలి రోజు డ్రైవింగ్ డిజిటల్ ఇండియాలో భాగంగా 'ఇన్నొవేషన్స్ అండ్ స్ట్రాటజీస్ ఫర్ ఏ టెక్నలాజికల్లీ అడ్వాన్స్‌డ్ ఫ్యూచర్' అనే అంశంపై కేటీఆర్ ప్రసంగించనున్నారు. ఈ సమ్మిట్‌లో 'కృత్రిమ మేధస్సు వ్యాపారం.. సాంకేతికతపై చూపించే ప్రభావం'పై ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, వివిధ ప్రభుత్వాల ప్రతినిధులు చర్చించనున్నారు. సదస్సులో 'గాలా ఐడియా అవార్డ్స్' కార్యక్రమం చేపట్టనున్నారు.

# నటి, నిర్మాత కృష్ణవేణి ఇకలేరు

సీనియర్ నటీమణి, నిర్మాత, స్టూడియో అధినేత మీర్జాపురం కృష్ణవేణి(101) ఇక లేరు. ఆదివారం తెల్లవారుజామున ఆమె తుదిశ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా ఆమె అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నారు. కృష్ణవేణి డిసెంబర్ 24, 1924 సంవత్సరంలో కృష్ణ జిల్లాలోని పంగిడిగూడంలో డా. ఎర్రంశెట్టి లక్ష్మణరావు, నాగరాజమ్మకు జన్మించారు. చిన్నప్పటి నుంచి ఆమెకు నటన అన్నా, నృత్యం అన్నా అభిమానం. లేత వయసులోనే నాటకాలలో నటించడం మొదలుపెట్టారు. ఆమె నటనను చూసిన దర్శకుడు సి. పుల్లయ్య కృష్ణవేణిని బాలనటిగా 'సతీ అనసూయ' అనే సినిమాతో 1936లో సినిమా రంగానికి పరిచయం చేశారు.

ఆ తర్వాత బాల నటిగా కొనసాగుతూనే తెలుగు, తమిళ భాషా చిత్రాలలో నటించారు. కథానాయికగా నటిస్తున్న సమయంలోనే ఆమెకు మీర్జాపురం రాజా వారితో పరిచయం అయ్యింది. ఆ పరిచయం వివాహానికి దారితీసింది. 1949లో 'మనదేశం' అనే సినిమాలో నందమూరి తారక రామారావును తెలుగు సినిమా రంగానికి పరిచయం చేశారు. ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను కృష్ణవేణి నిర్మించారు. కృష్ణవేణికి మేక రాజ్యలక్ష్మి అనురాధ జన్మించారు. అనురాధ నిర్మాతగా పలు విజయవంతమైన చిత్రాలు నిర్మించారు. కృష్ణవేణి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో ఉన్నారు. ఆదివారం ఉదయమే తమ మాతృమూర్తి తుదిశ్వాస విడిచినట్లు అనురాధ తెలిపారు. కాగా, సీనియర్ నటి, నిర్మాత కృష్ణవేణి కి నివాళులు అర్పించాయి. తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి. ఆమె మరణం చిత్ర పరిశ్రమకు తీరని లోటని పేర్కొన్నాయి.

**లక్కీ హ్యాండ్ అన్నారు..**

మనదేశం చిత్రాన్ని నిర్మాతగా నిర్మించి కృష్ణవేణి నాయికగా నటించారు. ఈ సినిమాలో యన్టీఆర్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పోలీస్ అధికారి పాత్రలో నటించి మెప్పించారు. అందుకుగానూ ఆయనకు రెండు వందల యాభై రూపాయలు పారితోషికం అందించారు కృష్ణవేణి. ఏ ముహూర్తాన కృష్ణవేణి రామారావుకు ఆ మొత్తం అందించారో కానీ తరువాతి రోజుల్లో సూపర్ స్టార్‌గా సౌత్‌లోనే అత్యధిక పారితోషికం పుచ్చుకొనే స్థాయికి చేరారు యన్టీఆర్! అందుకే కృష్ణవేణిది లక్కీ హ్యాండ్ అని అప్ప టి సినీ జనం అంటూ ఉండేవారు. చిత్తూరు నాగ య్య, సిహెచ్. నారాయణ రావు అప్పటికే పేరున్న నటులు.. వారితో కలసి రామారావు వంటి కొత్త నటుడు ఎలా నటిస్తారో అనుకున్నారు..

కానీ, అదరక బెదరక తన పాత్రను తాను ప్రతిభావంతంగా పోషించారు రామారావు. ఆయన ప్రతిభతోనే అగ్ర పథానికి చేరుకున్నారని కృష్ణవేణి చెబుతుండేవారు. 'మనదేశం' చిత్రానికి ఘంటసాల సంగీతం సమకూర్చారు. రేలంగి ఇందులో పోలీస్ వెంకటస్వామి పాత్రలో కనిపించారు. ఇందులోని పాటలు అప్పట్లో జనం నోళ్ళలో విశేషంగా చిందులు వేశాయి. తరువాతి రోజుల్లో దర్శకుడిగా మంచి పేరు సంపాదించిన తాతినేని ప్రకాశరావు ఈ సినిమాలో బిట్ రోల్‌లో కనిపించారు. ఇలా పలు విశేషాలతో రూపొందిన 'మనదేశం' చిత్రం 1949 నవంబర్ 24న విడుదలయింది. ఈ చిత్రానికి ప్రముఖ బెంగాలీ రచయిత శరత్ చంద్ర ఛటోపాధ్యాయ్ రాసిన 'విప్రదాస్' ఆధారం. ఆ కథకు ఎల్వి ప్రసాద్ స్క్రీన్ ప్లే రాయగా, సముద్రాల సీనియర్ మాటలు, పాటలు పలికించి ఆకట్టుకున్నారు. నటుడిగా, రాజకీయ నేతగా ఎన్టీ ఆర్ అందుకోని ఎత్తులు లేవు. అంత గొప్ప వ్యక్తిని తెలుగు తెరకు పరిచయం చేసిన నిర్మాతగా కృష్ణవేణి పేరు తెలుగు సినిమా రంగంలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

**కృష్ణవేణి బహుముఖ ప్రజ్ఞాశాలి**

రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత, విశ్వ విఖ్యా త నట సార్వభౌమ నందమూరి తారక రామారావు నటజీవితానికి తొలుత అవకాశం అందించిన కృష్ణవేణి సంపూర్ణ జీవితం చాలించి శివైక్యం చెందడం బాధాకరమని స్టార్ హీరో నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆయన మాట్లాడుతూ 'కృష్ణవేణి బహుముఖ ప్రజ్ఞాశాలి. నటిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా



తెలుగు సినీ చరిత్రలో ఆమెది ఓ ప్రత్యేక అధ్యాయం. మన దేశంలాంటి గొప్ప చిత్రాలు నిర్మించి సమాజంలో ఉన్నత విలువలను పెంచడానికి కృషి చేశారు. ప్రభుత్వ పరంగా ఎన్నో అవార్డ్స్ అందుకొన్నారు. ఇటీవల ఎన్‌టిఆర్ వజ్రోత్సవ వేడుకలలో, అంతకుముందు ఎన్‌టిఆర్ సెంటినరీ సెలబ్రేషన్స్ సందర్భంగా కృష్ణవేణిని ఘనంగా సత్కరించడం జరిగింది. కృష్ణవేణి మృతి వ్యక్తిగతంగా మాకు తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను' అని తెలిపారు.

**కృష్ణవేణి ఆత్మకు శాంతి చేకూరాలి..**

ఏపీ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. 'తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తొలి మహిళా నిర్మాతగా గుర్తింపు పొందిన కృష్ణవేణి తుది శ్వాస విడిచారని తెలిసి చింతించాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. నటిగా, గాయనిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా కృష్ణవేణి బహుముఖ ప్రజ్ఞ చాటుకున్నారు. ఎన్టీఆర్, ఘంటసాల వెంకటేశ్వరరావులను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసి ప్రత్యేక గుర్తింపు పొందారు. కృష్ణవేణి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను' అని పేర్కొన్నారు.

# భారత ఎన్నికల్లో అమెరికా జోక్యం!

భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి అమెరికా ప్రభుత్వం అందజేసే 21 మిలియన్ డాలర్లను ఇక నుంచి నిలిపివేస్తున్నట్టు ట్రంప్ యంత్రాంగంలో కీలక పాత్ర పోషిస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ప్రకటించింది. 'అమెరికా పన్ను చెల్లింపుదారులు చెల్లించే ప్రతి డాలర్ సొంతానికి మాత్రమే కేటాయిస్తాం. మిగిలినవన్నీ రద్దు చేస్తున్నాం' అని ప్రకటించింది.

ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవడమే అమెరికా నిధులపై బీజేపీ ప్రతినిధి అమిత్ మాలవీయ స్పందించారు. ఇది కచ్చితంగా భారతదేశ ఎన్నికల ప్రక్రియలో బయటి శక్తులు జోక్యం చేసుకోవడమేనని అన్నారు. 'ఈ నిధుల వల్ల ఎవరికి ప్రయోజనం జరిగింది? కచ్చితంగా అధికార బీజేపీకి అయితే కాదు' అని ఆయన స్పష్టం చేశారు. గత యూపీఏ ప్రభుత్వం దేశ ప్రయోజనానికి భంగం కలిగించే వ్యతిరేక శక్తులు భారత సంస్థలలోకి చొరబడటానికి వీలు కల్పించిందని ఆయన ఆరోపించారు. మన ఎన్నికల ప్రక్రియపై అమెరికా కేంద్రంగా ఉండే బిలియనీర్, కాంగ్రెస్, గాంధీల కుటుంబ సన్నిహితుడు జార్జి సోరోస్ నీడ అలుముకోవడాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.

భారతదేశ ఎన్నికల కమిషనర్ నియామక ప్రక్రియ పారదర్శకంగా, అందరినీ కలుపుకుని సాగిందని, అప్పట్లో భారత ఎన్నికల ప్రక్రియ విదేశీ ఆపరేటర్లకు అప్పగించారనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన ఆరోపించారు. అయితే దీనిని కాంగ్రెస్ వర్గాలు ఖండించాయి. తన వైఫల్యాలను దాచుకోవడానికి ఇలాంటి ఆరోపణలు చేస్తున్నదని పేర్కొన్నాయి.

# మొక్కలు నాటి..కెసిఆర్ కు కానుక ఇద్దాం

**-ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి**

**-మాజీ జెడ్పీ ఛైర్మన్ దాదన్న గారి విట్టల రావు**



మాక్లూర్,ఫిబ్రవరి 16 (ప్రజాక్షేత్రం): బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ పిలుపు మేరకు ఈనెల 17 వ తేదిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని జడ్పీ మాజీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు పిలుపునిచ్చారు.అనంతరం మాజీ చైర్మన్ మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్రాన్ని సాధించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కేసీఆర్ పుట్టినరోజున వృక్ష మహాయజ్ఞంలో కార్యక్రమంలో పెద్ద ఎత్తున బారాస శ్రేణులు పాల్గొనాలని కోరారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక విశాఖపట్నం జిల్లా కన్వీనర్ కో కన్వీనర్ గా బసు పోతన, మజ్జి దేవిశ్రీ ఏకగ్రీవ ఎన్నిక



విశాఖపట్నం,ద్వారకా నగర్, ఫిబ్రవరి 16 (ప్రజాక్షేత్రం): ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక విశాఖ జిల్లా కన్వీనర్ కో కన్వీనర్ లో గా బసు పోతన, ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక రాష్ట్ర కన్వీనర్ వల్లూరి శివప్రసాద్ ఈ సందర్భంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అరసం జాతీయ అధ్యక్షులు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ,ప్రజాశక్తి సంపాదకులు ఎం వి ఎస్ శర్మ, శరత్ చంద్ర జ్యోతి శ్రీ అరసం విశాఖ జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజు ప్రముఖ రచయిత డాక్టర్ డివి సూర్య రావు గారు తదితరులు పాల్గొన్నారు.

## పేదలు,అనాథ వృద్ధులు,మానసిక దివ్యాంగుల ఆశ్రమాలలో పెళ్లి రోజు వేడుకలు.





ఖమ్మం,ఫిబ్రవరి 16(ప్రజాక్షేత్రం): ఆకలితో ఉన్న వారి ఆకలిని తీరుద్దాం వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో,మానవ సేవే మాధవ సేవ అంటూ నిరంతరం పేదవారి అవసరాలను తీర్చే దిశగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటి కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా వైజాగ్ వాస్తవ్యులైన గోలుకొండ సురేష్ కుమార్ శ్యామ సుందరి (చిద్రూపి అమ్మ) దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి సహకారంతో మధిర ఆదరణ అనాథ వృద్ధాశ్రమం, పాపానాయుడుపేటలోని లక్ష్మీ నరసింహ అనాథ మానసిక వృద్ధాశ్రమాలలో మధ్యాహ్నం భోజనం మరియు కందుకూరు పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే నిరాశ్రయులకు ఆహారం, కోవూరు రోడ్లో ఉన్న స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో పిల్లలకు అల్పాహారం మరియు ఊరిబయట ఉన్న పేదలకు,వారి పిల్లలకు, నూతన వస్త్రములు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీరామసాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు (ఎల్ ఐ సి ఏజెంట్),ఈ.సి.మెంబర్ ఇన్నమూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం



శ్రీ అపురూప వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కొనసాగుతున్న శ్రీవారి 13 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి,అమ్మవార్ల కల్యా ణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం 11.30 గంటలకు ఆలయంలో వేదిక ఏర్పాటు చేసి,స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. లోక కల్యాణార్థం పంచసూక్త హోమం నిర్వహించారు. అనంతరం శ్రీవారికి గరుడసేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్,ఆలయ కమిటీ సభ్యులు ,భక్తులు పాల్గొన్నారు.

## ఆర్జేసి కృష్ణ గృహానికి ఎం.ఎల్.సి.కవిత




ఖమ్మం,ఫిబ్రవరి 16 (ప్రజాక్షేత్రం): పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఖమ్మం నగరానికి వచ్చిన తెలంగాణా జాగృతి అధ్యక్షు రాలు ,ఎం.ఎల్. సి. కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఆహ్వానం మేరకు ఆయన స్వగృహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కృష్ణ కవితకు బొకే అందించి ఘన స్వాగతం పలికారు.అనంతరం కవిత కు సారె అందించారు.ఈ కార్యక్రమం లో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం

**-సంవత్సరం నుండి గ్రామాల పరిస్థితి అధోగతి**

**- గ్రామాల సమస్యలను పట్టించుకునే నాథుడే కరువాయే**



మొయినాబాద్,ఫిబ్రవరి 16 (ప్రజాక్షేత్రం): మండలంలోని మొయినాబాద్ నూతన మున్సిపాలిటీగా కొలువైన యేన్కేపల్లి వార్డు కార్యాలయం అనుబంధ గ్రామమైన జివాన్ గూడ ప్రధాన రహదారి పైన అండర్ డ్రైనేజీ పైపు పగిలిపోవడంతో 15 రోజులుగా దుర్వాసన విదచల్లుతున్న పట్టించుకోని గ్రామ సెక్రెటరీ వెంకట్ రెడ్డి. బస్తీలో ఈ దుర్వాసనకు అనేకమైన దోమలు ఇళ్లలోకి ప్రవేశించడం జరుగుతుంది. ఇళ్లలో ఉండే చిన్నపల్లలు అనారోగ్య బారిన పడుతున్నారు. గ్రామ సెక్రెటరీకి పలుమార్లు ఆయన దృష్టికి తీసుకెళ్లిన చేద్దాంలేని అని సమస్యను తోసి పుచ్చుతున్నారు. సమస్య తన దృష్టికి వెళ్లిన ప్రభుత్వం పెట్టిన బిల్లులకు ఇప్పటికీ బిల్లులు చెల్లియడం లేదని,ఉలుకులేదు పలుకు లేదు జీతాలు మూడు నెలల నుంచి చెల్లించడం లేదు,ఎన్ని బిల్స్ పెట్టినా అవి కూడా రావడం లేదని ఏవేవో సాకులు చెబుతూ కాలం గడుపుతున్నారు.వీధిలైట్లు సరిగ్గా రావడం లేదు.అయినా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేక 13 నెలలుగా సర్పంచ్ పదవి ఖాళీగా ఉన్న ప్రభుత్వం ఇప్పటికీ ఎలక్షన్లు జరపడం లేదు.ఇంకా ఎన్ని రోజులు ఎన్ని నెలలు పడుతుందో కూడా క్లారిటీ లేదు.కనీసం 15 నెలలు కావస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి ఇప్పటివరకు ఎక్కడి గొంగడి అక్కడే వేసినట్టు ఉంది.గ్రామాల్లో ఉన్న సెక్రటరీలైన చిన్న చిన్న పనులు కూడా చేయకపోతే ప్రభుత్వానికి పెద్ద మచ్చే తెచ్చిపెడుతుంది. కాబట్టి సెక్రటరీ, కమిషనర్లు, ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఏ సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## పాలేరు,ఖమ్మం నియోజకవర్గాల్లో పర్యటించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం,ఫిబ్రవరి 16(ప్రజాక్షేత్రం):తెలంగాణ



రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు,ఖమ్మం నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించారు.పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో జరిగిన కందుల లక్ష్మయ్య కుమారుని వివాహానికి, కూసుమంచిలోని ఎస్ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్లో పార్తబోయిన లక్ష్మయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.నేలకొండపల్లి మండలం అనాసాగరంలో జరిగిన తాటికొండ శ్రీనివాసరావు కుమారుని అన్నప్రాసన వేడుకకు,ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడులో జరిగిన బుర్ర ఉపేందర్ కుమారుని అన్నప్రాసన వేడుకకు హాజరయ్యారు.చిన్నారులను ఆశీర్వదించారు.రెడ్డిపల్లిలో టెంకటి శ్రీనివాసరావు కుమారుని వివాహానికి, రఘునాథపాలెం మండలం పుటాని తండా గ్రామంలో జరిగిన మూడ్ బాలాజీ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

## కేజీబీవీ పాఠశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం.



బంటారం ఫిబ్రవరి 16(ప్రజాక్షేత్రం): బంటారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు అన్నారు. కాంట్రాక్టు నైట్ ఉమెన్ వాచ్మెన్ ఉద్యోగానికి ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు చివరి తేదీ ఈనెల 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి ఎంఈఓ వెంకటేశ్వర్ రావు స్పష్టం చేశారు. ఇందుకు కావలసిన వివరాలు ఇలా ఉన్నాయి, పదో తరగతి చదువుకున్న వారు 25 "సం" నుండి 55 సంవత్సరాలలోపు వయస్సు గల వారు ఏదైనా సెక్యూరిటీ ఏజెన్సీ నుంచి శిక్షణ పొంది ఉండాలన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 18లోగా విద్య వనరుల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ సూచించారు.

## ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని మర్యాదపూర్వకంగా కలిసిన ఏఐఎంఐఎం పార్టీ నాయకులు.



బంట్వారం ఫిబ్రవరి 16 (ప్రజాక్షేత్రం): ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని ఏఐఎంఐఎం నాయకులు ఆదివారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని నిన్న ఏఐఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఏఐఎంఐఎం పార్టీ బంటారం మండల అధ్యకుడు సయ్యద్ ఖదీర్ మరియు తోర్మామిడి మాజీ వార్డు సభ్యుడు మీరాసాబ్ ఖదీర్ పాషా, ఈసందర్భంగా బంటారం మండలం తోర్మామిడి గ్రామంలోని మైనార్టీల అభివృద్ధికి సంభందించిన పలు అంశాలను ప్రస్తావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సమీర్, యూనుస్, ఖాజా, జమీర్ మరియు తదిరులు పాల్గొన్నారు.

## జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలో చలో హైదరాబాద్ పోస్టర్ ను ఆవిష్కరించిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు జమ్మిచెడు కార్తీక్



గద్వాల,ఫిబ్రవరి 16(ప్రజాక్షేత్రం): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు వైయస్సార్ సర్కిల్ లో చలో హైదరాబాద్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల నాడు ప్రకటించిన 6 గ్యారెంటిలను వెంటనే అమలు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తయినా ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.రేషన్ కార్డు లేని పేద ప్రజలందరికీ వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు.రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు చేస్తామన్నారు.మాఫీ చేయడంలో విఫలమయ్యారన్నారు.రైతు భరోసా పథకాన్ని రూ.15 వేల నుండి రూ.12 వేలకు కుదించి అవి కూడా ఇవ్వడంలో విఫలమవుతున్నారన్నారు. హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో హామీలను అమలు చేయాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు పెరిగిపోయి అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కనీసం పట్టించుకునే నాథుడే లేడన్నారు.ప్రజా సంపదన వెంటనే ఇచ్చిన హామీల అమలుకై ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేసే వరకు ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు.ఈనెల 20వ తేదీన ఇండ్లు కావలసిన పేదలందరూ,రేషన్ కార్డులు కావలసిన పేదలందరూ,రైతు రుణమాఫీ కావలసిన రైతులందరూ,రైతు భరోసా పథకం కావలసిన రైతులందరూ,పెన్షన్లు రావలసిన పెన్షన్ దారులందరూ,కల్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం రానటువంటి మహిళలందరూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంజిపేట కోళ్ల అంజి,జమ్మిచెడు రామకృష్ణ రాజు,వెంకటంపల్లి రంగస్వామి ,కృష్ణ,లక్ష్మన్న, నారాయణ,రంగస్వామి, నాగరాజు,కురుమన్నతదితరులు పాల్గొన్నారు.

# దక్షిణంలో ముసలం

**- అభివృద్ధికి అడ్డం తప్పట్లేదు**

**- నిధులిచ్చే దాత కూ అవరోధాలు**

**- కార్పొరేటర్ కనుసన్నల్లో శిలా ఫలకమూ నేలపాలు**

**- తన పేరు లేనిదే ఎమ్మెల్యే పేరేంటని ఆగ్రహం**

**- 20 రోజుల తరువాత బయట పడ్డ అహం సమస్యలు**




విశాఖపట్నం,ఫిబ్రవరి 16(ప్రజాక్షేత్రం): దక్షిణ నియోజక వర్గంలో ఎమ్మెల్యే అయితే ఏంటి గొప్ప... కార్పొరేటర్ గా నాకూ విలువెక్కువ.ప్రైవేట్ స్పాన్సర్షిప్ లో చేపట్టే అభివృద్ధి అయినా సరే, డబ్బులిచ్చే వారి పేరు ఉన్నా లేకున్నా నా పేరు మాత్రం ఉండి తీరాల్సిందే.నిధులిచ్చే దాత పేరూ ఎమ్మెల్యే పేరు శిలా ఫలకం పై ఉంటే కుదరదు,కూల్చేస్తాం.ఇలా చెప్పడమే కాదు.కూల్చి పడేశారు కూడా.ఇది 39వార్డులో లక్ష్మీటాకీస్ జంక్షన్ లో ఉన్న ఎమ్ వి డి ఎమ్ హైస్కూల్ లో వేదంతా కంపెనీ వారు ఈ స్కూలుకి స్పాన్సర్ చేసి శిలా పలకం పై స్థానిక ఎమ్ ఎల్ ఎ పేరు.వేసి జనవరి 26న ఆవిష్కరించారు.ఐతే ఇక్కడ స్థానిక కార్పొరేటర్(మహమ్మద్ సాధిక్ )అనుచరులకు. మాలీడర్ పేరు లేని ఈ శిలాపలకం ఇక్కడ ఉండడానికి వీలేదు అన్ని పట్టు బట్టి మరి కూల్చేశారు.కూల్చేసిన సంగతి తెలుసుకున్న కూటమి ప్రభుత్వ భాగస్వామ్య పార్టీ జనసేన నేతలు జరిగిన దుర్మార్గపు శిలా ఫలకం తొలగింపు ద్వారా అభివృద్ధినివ్వ బోయిన దాత పేరు,ప్రాజెక్ట్ లో ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ పేర్ల ఫలకం కూల్చివేతపై జనసేన పార్టీ నేతలు పోలీస్ పిర్యాదు ఇచ్చినా ఫలితం లేకపోయింది. కూల్చి వేత కు కారణమైన కార్పొరేటర్(సాధిక్ )ఆయన అనుచరులు గా ఉన్న షాడో కార్పొరేటర్ (సూరడా తాతరావు)గాయబ్ కావడం విశేషం.దొరకలేదని పోలీసులు మీనమేషాలు లెక్కించడం మరో విశేషం.అభివృద్ధి అంశం ఇటు తిరిగి ఎటు దారితీస్తుందో నని దక్షిణ నియోజక వర్గం ప్రజలు చర్చిస్తున్నారు.ఈ షాడో కార్పొరేటర్ (సూరడా తాతరావు)పై మరికొన్ని ఆరోపణలు గుపిస్తున్న స్థానిక ప్రజలు. ఈ వార్డులో ఎక్కువగా మధ్యతరగతి ప్రజలు,పేదవాళ్ళు ఉంటారు. వీరు కూలిపనులు చేసుకొని కుటుంబాలను పోషించుకుంటూ జీవనం చాగిస్తున్న క్రమంలో పాత ఇళ్ళను పడగొటి వాటి ప్లేసులో కొత్త ఇళ్లను నిర్మించుకుంటెంటే వాళ్ళు వద్దకు ఈ షాడో కార్పొరేటర్ (సూరడా తాతరావు)వెళ్లి అజమాయిసి చెలస్తున్నరు మీ బిల్డింగ్ కి ప్లాన్ ఉందా లేదా అన్ని అడగటం.మీకు ప్లాన్ ఉన్న లేకపోయినా మాకు డబులు కట్టాలి అన్ని వారి దగ్గర నుండి లక్షలో గుంజుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## గత ప్రభుత్వాని కంటే భక్తులకు మెరుగైన సేవలు.

**-లింగమంతుల స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి...**

**-పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి..**




చివ్వేంల,ఫిబ్రవరి 16 (ప్రజాక్షేత్రం): పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులకు గత ప్రభుత్వాని కంటే మెరుగైన సేవలు అందుబాటులోకి ఉంచామని పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి అన్నారు.ఆదివారం ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఏర్పాట్లను పరిశీలిస్తూ బైకు,కార్ రేసింగ్ ను చూసి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్పుడు లేనంతగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి ఐదు కోట్ల రూపాయలను కేటాయించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.భక్తులకు అసౌకర్యాలు కలిగించకుండా అధికారులు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కొనియాడారు.లింగమంతుల స్వామి ఆశీస్సులు భక్తులపై ఎప్పుడూ ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు జాతర సరళిని పరిశీలించిన ఎస్పి సన్ ప్రీత్ సింగ్



నూర్యాపేట,ఫి బ్రవరి 16(ప్రజాక్షేత్రం): సూర్యాపేట,మండల కేంద్రం లోని దురాజుపల్లి పెద్దగట్టు జాతర సరళని ఆదివారం ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ పోలీస్ కంట్రోల్ రూం లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కమాండ్,కంట్రోల్ సెంటర్ నుండి పరిశీలించారు. అనంతరం గుట్టు చుట్టూ భద్రత చర్యలను తనిఖీ చేశారు,పోలీసు బందోబస్తు ము పరిశీలించారు.పెద్దగట్టు పై దేవస్థానం వద్ద బందోబస్తు పరిశీలించారు.ఎగ్జిబిషన్ రోడ్డు,కోనేరు,వీఐపి మార్గం, హైవే పై వాహనాల శ్రేణి, తూర్పు మెట్లు వద్ద బందోబస్తు,భద్రత చర్యలు తనిఖీ చేశారు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఏ ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి,డిఎస్పీ రవి,శ్రీధర్ రెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన దాతలు



వలిగొండ,ఫిబ్రవరి 16 (ప్రజాక్షేత్రం): యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మృతి చెందిన గుండెపురి రాజయ్య కుటుంబాన్ని పులిపలుపుల రాములు గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముద్దసాని రామచంద్ర రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్,జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో యాస నిషాకర్ రెడ్డి,యాస అంజిరెడ్డి,మర్ల మల్లయ్య,చెన్నారం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకకు ముఖ్య హాజరైన మత్స్యగిరి లక్ష్మి నరసింహస్వామి దేవాస్థాన మాజీ ఛైర్మెన్ ముద్ధసాని కిరణ్ కుమార్ రెడ్డి



వలిగొండ,ఫిబ్రవరి 16 (ప్రజాక్షేత్రం): యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి భాజాపా మండల నాయకులు అవుల కళమ్మ–శ్రీనివాస కూతురు ఉమా వివహానికి మరియు మొగిలిపాక గ్రామానికి చెందిన మర్ల బుచ్చమ్మ – నర్సయ్య కుమారుడు మర్ల సాయికుమార్ యాదవ్ విహహానికి శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన మాజీ ఛైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు ను కైవసం చేసుకున్న అశోకనగర్ సైనిక్ స్కూల్

**ఖానాపూర్,ఫిబ్రవరి 16(ప్రజాక్షేత్రం):**

భారతదేశ ప్రగతికి తోడ్పడే వ్యక్తుల లేదా ప్రాజెక్టుల లేదా సంస్థల కృషిని గుర్తించి ఇచ్చే ప్రఖ్యాత స్కోచ్ అవార్డును అశోక్ నగర్ లోని సైనిక్ స్కూల్ కైవసం చేసుకుందని ప్రిన్సిపల్ గట్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డు కోసం జాతీయస్థాయిలో పలు సంస్థలు పోటీలో పాల్గొనగా ఆ కాంపిటీషన్ తట్టుకొని తమ సైనిక్ స్కూల్ అవార్డు గెలుచుకుందని తెలిపారు. ఈ అవార్డుని గిరిజన గురుకులాల సెక్రటరీ శ్రీమతి సీతాలక్ష్మి ఐఏఎస్ నిన్న న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో జ్యూరీ చేతుల మీదుగా తీసుకోవడం తమకెంతో గర్వకారణమని తెలిపారు. త్రివిధ దళాల్లోకి గిరిజన విద్యార్థులు ప్రవేశించడంలో ఎదురయ్యే ఇబ్బందులను తొలగించి,వారు సగర్వంగా ఉద్యోగ అవకాశాలు పొందే ఉద్దేశంతో అశోక్ నగర్ లో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే సుమారు 27 మంది విద్యార్థులు త్రివిధ దళాలు మరియు తెలంగాణ పోలీస్ అకాడమీలోకి ప్రవేశించడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా సుమారు 20 మంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ప్రఖ్యాత ఐఐటీలు,ఎన్ఐటీలు, ఇండియన్ మేరీ టైం యూనివర్సిటీ




మరియు సెంట్రల్ యూనివర్సిటీలో అడ్మిషన్స్ పొందారని తెలిపారు. ఈ ఫలితాలు తమ ఉపాధ్యాయ బృందం, ఆర్మీ సిబ్బంది కృషి మరియు తమ ఉన్నతాధికారుల సూచనలు మరియు సహకారం తో సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు పొందడంలో తోడ్పాటును అందించిన ఉన్నతాధికారులకు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర మరియు ఆర్మీ సిబ్బందికి, తల్లిదండ్రులకు,విద్యార్థులకు మరియు మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విశాఖ లో ఫోనియెక్స్ గ్రాండ్ హెూటల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనకాపల్లి ఎం.పీ సి.ఎం రమేష్ తనయుడు సి.ఎం రిత్విక్








**విశాఖపట్నం,ఫిబ్రవరి 16(ప్రజాక్షేత్రం):**

కూర్మన్నపాలెంలో ఆదివారం అచ్చుతాపురం మండలం జనసేన పార్టీ యువ నాయకులు ఎంపీటీసీ శ్రీ పీల సందీప్ నూతనంగా ప్రారంభించిన సోనిఎక్స్ గ్రాండ్ హెూటల్ ప్రారంభోత్సవంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ తనయుడు సి.ఎం రిత్విక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హెూటల్ యాజమాన్యం మరియు జనసేన పార్టీ యువ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సి.ఎం రిత్విక్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఫోనియెక్స్ గ్రాండ్ హెూటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సి.ఎం రిత్విక్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ కు దగ్గరలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కూర్మన్నపాలెం మరియు అగనంపూడి నగర పరిధిలో అత్యాధునిక శోభగులతో తీర్చిదిద్ది అనేక సౌకర్యవంతమైన వసతులుతో ఫోనియెక్స్ గ్రాండ్ హెూటల్ ను తీర్చిదిద్దిన యువ నాయకులు పీలా సందీప్ ని ప్రత్యేకంగా అభినందించారు. మరిన్ని హెూటల్స్ ను అనకాపల్లి జిల్లాలో కూడా ఏర్పాటు చేయాలని రాజకీయంలోనూ వ్యాపార రంగంలోనూ ఉన్నతంగా రాణించాలంటూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్,బీజేవైఎం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్,ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలలో ప్రతిభ చూపించిన జన సైనికులను సత్కరించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు

**పెందుర్తి,ఫిబ్రవరి 16(ప్రజాక్షేత్రం):**

ప్రైవేట్ కన్వెన్షన్ సెంటర్ లో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వలలో ప్రతిభ చూపించిన పెందుర్తి నియోజకవర్గం జన సైనికులకు సాలువాలు తో సత్కరించి జ్ఞాపికను అందజేయడం జరిగినది అందులో భాగంగా జనసేన పార్టీ సభ్యత్వాలు పెందుర్తి నియోజకవర్గం లో 26 వేలకు పైగా చేసి రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిన సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు కి శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేయించి జ్ఞాపికను అందజేసిన పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు ఈ యొక్క కార్యక్రమంలో వీరితోపాటు జనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కోరుపోలు రామునాయుడు , బోడ్డపు శ్రీనివాసరావు ,కర్రి కనకరాజు గారు,వార్డ్ అధ్యక్షులు కాకి బాబు , సేనాపతి సోము శేఖర్ ,పిల్లా శివ కృష్ణ ,ఓబ్బిన శ్రీకాంత్ , పెన్నింటి పార్వతి,అది బాబు,కంచిపాటు మధు,డిబిఎల్ నాయుడు గారు,బంటు సురేష్ , నియోజవర్గం ఐటి కోఆర్డినేటర్ లక్ష్మీపతి,సీనియర్ నాయకులు అయితి సింహాచల నాయుడు,మామిడి శంకర్రావు, బాలిరెడ్డి అప్పారావు,గొన్న రమాదేవి గారు,బలిరెడ్డి రామకృష్ణ ,బొంత కోళ్ల పద్మా , కేఎన్ఆర్,జుత్తాడ శ్రీనివాసరావు,ఇందల అశోక్ , గొర్ల అప్పారావు మొదలుకొని నియోజకవర్గం జనసేన పార్టీ




నాయకులు కార్యకర్తలు మరియు వీర మహిళలు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నియోజవర్గం క్రియాశీలక సభ్యత్వాల లో ప్రతిభ చూపించిన వారి వివరములు**

1500 దాటి సభ్యత్వాలు చేసిన వారి సంఖ్య - 01

1. బలిరెడ్డి రామకృష్ణ

1500 నుండి 1000 లోపు చేసిన వారు- 04 సభ్యులు

1. బంతకోళ్ల పద్మ
2. చింతకాయల సుజాత ముత్యాలు
3. డిబిఎల్ నాయుడు
4. కంచిపాటి మధు

వెయ్యి నుండి 500 లోపు చేసిన వారి సంఖ్య - 14 సభ్యులు.

# అక్రమ కట్టడాలకు అడ్డాగా మారిన ఇంద్రేషంలోని పి ఎన్ ఆర్ లేఅవుట్ ...?

**-ఫిర్యాదులను పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు**

**-కంప్లైంట్ కు మాకు సంబంధం లేదంటూ వ్యవహరిస్తున్న అధికారులు**

ఇంద్రేశం గ్రామపంచాయతీ పరిధిలోని పి ఎన్ ఆర్ లేఅవుట్ అక్రమ కట్టడాలకు కేంద్రబిందువుగా మారింది. అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేదు. ఎవరికి నచ్చినట్టు వారు తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేసుకుంటూ పోతున్నారు. రెండు అంతస్తుల అనుమతులు తీసుకొని ఏకంగా ఐదారు అంతస్తులు లో నిర్మించడం స్థానిక ప్రజాప్రతినిధులకు,పలువురు అధికారులకు,బిల్డర్లకు కాసుల పంటగా మారిందనే ఆరోపణలు వస్తున్నాయి. పంచాయతీ కార్యదర్శి కట్టడాలను అడ్డుకోవాల్సింది పోయి,ఫిర్యాదులను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాడని పలువురు అంటున్నారు. పిర్యాదులను తేలిగ్గా తీసుకుంటూ,అక్రమ నిర్మాణాలకు పచ్చజెండా ఊపుతున్న తీరుపై ప్రజలు



తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. పై అధికా రులకు ఫిర్యాదు చేస్తే భయపడాల్సిన అవసరం లేదంటూ నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్న అధికా రులపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని,ఇంద్రేశం గ్రామపంచాయతీలో అక్రమ నిర్మాణాలను అడ్డుకునే రోజు దగ్గరలోనే ఉందని, ప్రభుత్వం,సంబంధిత అధికారులు ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# చత్రపతి శివాజీ ఏర్పాటుకు భూమి పూజ



దేవరకద్ర మండలంలోని చిన్న రాజమూర్ గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన ఎర్రగొల్ల ప్రేమ్ కుమార్ చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రేమ్ కుమార్ గ్రామ పెద్దలు యువకులతో కలిసి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 19న చత్రపతి శివాజీ జయంతి పురస్కరించుకొని విగ్రహాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ లో మెరిసిన దేవరకద్ర విద్యార్థి.



దేవరకద్ర మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో చదువుతున్న ప్రతిభావంతుడైన విద్యార్థి మహమ్మద్ సల్మాన్ జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో 97.25 పర్సంటేజ్ తో అద్భుతమైన విజయాన్ని సాధించాడు. దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ సల్మాన్ సన్నాఫ్ ఎండి ఖాదర్ స్టేట్ సెకండ్ ర్యాంక్, జిల్లా మొదటి ర్యాంకు సాధించి,తన కృషి పట్టుదలతో ఈ గర్వించదగ్గ ఫలితాన్ని అందుకున్నాడు. మహమ్మద్ సల్మాన్ వ్యక్తిగత శ్రమతోపాటు, విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేయడానికి అన్ని విధాలుగా అధ్యాపక బృందం ప్రణాళిక బద్ధంగా కృషి చేయడం ద్వారానే ఈ విజయాలు సాధించగలుగుతున్నామని సల్మాన్ తండ్రి ఖాదర్ అన్నారు. తన విజయానికి తల్లిదండ్రులు ,గురువులు, స్నేహితులు, సహకారం అందించారని మహమ్మద్ సల్మాన్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరిచిన సల్మాన్ కు శాల్వాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపిన దేవరకద్ర మైనార్టీ సోదరులు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మైనార్టీ సోదరులు సయ్యద్ ఫరూఖ్ అలీ, ఎండి జమీల్, ఎండి కుద్భు, ఇనాయత్ అలీ, ఖలీద్ ,అంజాద్ అలీ, జహేద్, వాయిద్ అలీ, సైఫ్, లియాఖత్ అలీ, అస్గఫర్ రెహమాన్, మాజీద్ , అబూబకర్,

# డ్రైనేజీ నిర్వహణలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం

**-ప్రజల ఆరోగ్యం ప్రశ్నార్థకం**



ఐజ మున్సిపాలిటీ లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జలగరి అశోక్ ఆధ్వర్యంలో పెద్ద ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన సందర్శించి మాట్లాడుతూ డ్రైనేజీ కాలువను గత పది రోజులుగా పూర్తిగా నిండి రోడ్డుపై మురుగునీరు స్టాక్ అయినా మున్సిపల్ అధికారులు సానిటరీ సిబ్బంది పట్టించుకోకపోవడం వల్ల మురుగునీళ్లు రోడ్లపై పారి వాహనాలు రావడానికి మనుషులు నడవడానికి కూడా ఇబ్బందిగా ఉన్న మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం ప్రత్యేక అధికారి పాలనకు నిదర్శనం. మురుగుకలువ నీళ్లు రోడ్డు నిల్వ ఉండడంవల్ల దోమల నుండి ఆ వీధిలోని ప్రజల యొక్క ఆరోగ్యం ప్రశ్నార్థకమవుతున్నది. కావున తక్షణమే స్పందించి మురుగు కాలువలొ నీళ్లు పోయే విధంగా క్లీన్ చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో 72 పోలింగ్ బూత్ అధ్యక్షుడు నర్సింలు, వీరేశు, మైబు భాష, చరణ్, ప్రాణేష్, లోకేష్, హరి యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# సేవాలాల్ మహారాజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్



ధర్మారం మండలంలోని బంజేరుపల్లి గ్రామంలో నిర్వహించిన సేవా లాల్ మహా రాజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్."

# మార్చి 09 నుండి 13వ తేదీ వరకు తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు



**పోరు తెలంగాణ న్యూస్// తిరుమల**

తిరుమల, 2025 ఫిబ్రవరి 16: తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 09 నుండి 13వ తేదీ వరకు జరుగనున్నాయి. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 09న శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేస్తారు. రెండవ రోజు మార్చి 10న రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామి తెప్పలపై మూడుసార్లు విహరిస్తారు. మూడవరోజు మార్చి 11న శ్రీభూ సమేతంగా మలయప్పస్వామివారు మూడుసార్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. ఇదేవిధంగా శ్రీమలయప్పస్వామివారు నాలుగో రోజు మార్చి 12న ఐదుసార్లు, చివరి రోజు మార్చి 13వ తేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు :**

తెప్పోత్సవాల కారణంగా మార్చి 09, 10వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, మార్చి 11, 12, 13వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

# పోలింగ్ కేంద్రాల సందర్శన

**-కలెక్టర్ పమేలా సత్పతి**



**పోరు తెలంగాణ దినపత్రిక కరీంనగర్ జిల్లా, ప్రతినిధి: సాయినిమల్లేశం,**

కరీంనగర్ ఉత్తర తెలంగాణ జిల్లాల పట్టభద్రులు, శాసనమండలి ఎన్నికల పోలింగ్ ఈనెల 27న జరుగనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో పూర్తి సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వాణినికేతన్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు జిల్లాలోని పలు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆమె సందర్శించారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల నియోజకవర్గం కేటీ దొడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి ఆశీర్వదించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి. ఎమ్మెల్యే వెంట మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు, గట్టు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కేటీ దొడ్డి మండల సీనియర్ నాయకులు ఉర్కుందు, నవీన్ కుమార్ రెడ్డి, ఆంజనేయులు, భగవంతు, రంగారెడ్డి, రంగారెడ్డి, యుగేందర్, వెంకటన్న, వీరేష్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగికి సన్మానము.



నిర్మల్ జిల్లా సహకార అధికారి కార్యాలయములో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా విధులు నిర్వహించి ఇటీవలే పదవీ విరమణ పొందిన నిర్మల్ పట్టణం ప్రియదర్శింనగర్ కు చెందిన దొండి సాయినాథ్ ని ఎన్టీఆర్ మార్గ్ కాలనీ డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మార్గ్ సొసైటీ అధ్యక్షులు భూసారపు గంగాధర మాట్లాడుతూ వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు లింగంపల్లి లక్ష్మీనారాయణ, సెక్రటరీ శివరాం వెంకటేష్, చిటిమల సదయ్య, సోలాపూర్ రాజేశ్వర్, ఆడేపు సుధాకర్, సింగిడి భూషణ్ రెడ్డి, పడిగేల వేణుగోపాల్, పోలిశెట్టి రాజు, ద్యాగలక్ష్మి రాజు, సంఘం మహేందర్, నాచం సతీష్, తోడిశెట్టి పరమేశ్వర్, శనిగారపు పోశెట్టి, సంఘం నరేందర్, ఆరేపల్లి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత.



సేవాలాల్ సేన మరియు బజరంగ్ దళ్ యువత ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా, భీమారం మండలం, బూరుగుపల్లి గ్రామం లో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలో భాగంగా జిల్లా లెవల్ కబ్బడి టోర్నమెంట్ నిర్వహించగా మొదటి బహుమతి గా కాటారం టీం సాధించగా మొదటి బహుమతి 15000/- రూపాయలు,2వ బహుమతి ని బూరుగుపల్లి నుండి సేవాలాల్ టీం సాధించగా వారికి 10000/- రూపాయలు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ భూక్య రాజ్ కుమార్ నాయక్ మరియు సి ఐ శ్రీనివాస్, దుస్సా అరవింద్,కాటం సురేష్, ఎంపీటీసీ శ్రీనివాస్ చేతుల మీదుగా అందియడం జరిగింది. ఈ కార్యక్రమం లో బూరుగుపల్లి సర్పంచ్ వడ్ల కొండ రమాదేవి తిరుపతి, బిఆర్ఎస్వి మండలం అధ్యక్షులు భూక్య రాజేష్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ పానుగంటి లక్ష్మణ్ కో అప్షన్ సభ్యులు బాబర్ ఖాన్ భూక్య రాజు నాయకులు బి ఆర్ ఎస్ నాయకులు భూక్యా బలరాం నాయక్ రమేష్ దారావత్ రాజు నాయక్ యువత గుగులోత్ శేఖర్ భూక్య మనోజ్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ. 85000/- విలువ గల చౌకోట్లు సోమసూత్రం విరాళం

**-కొల్లూరు నర్సింలు ముదిరాజ్ బి. ఆర్.ఎస్.పార్టీ నాయకులు**

**-జిన్నారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న మాల పోచమ్మ గుడి నిర్మాణానికి దాతలు అధిక సంఖ్యలో ముందుకొచ్చి విరాళాలు అందించాలని కోరిన జిన్నారం గ్రామ పెద్దలు జి.వెంకటేశం గౌడ్,గుట్టమీద శ్రీనివాస్ రెడ్డి, సింహారెడ్డి,ఏర్పుల లింగం,తోట నర్సింగరావు జోగు వెంకటేష్**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి కొల్లూరు గ్రామానికి చెందిన నర్సింలు ముదిరాజ్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు 85000/-వేల విలువ గలిగిన అమ్మవారి గుడికి చౌకోట్లు, సోమ సూత్రం విరాళంగా అందజేయడం జరిగింది, జిన్నారం గ్రామ మాల పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొల్లూరు నర్సింలు ముదిరాజ్ బిఆర్ఎస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిన్నారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న పురాతనమైన మహిమగల పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి విరాళాన్ని అందించే భాగ్యం నాకు కలగడం మా కుటుంబానికి సంతోషంగా ఉందని, అంతటి మహిమ గళ్ళ పోచమ్మ తల్లి గుడి నిర్మాణం కొనసాగించడం సంతోషంగా ఉందని, పోచమ్మ తల్లి నిండు ఆశీస్సులతో మా కుటుంబాని చల్లగా చూడాలని కోరుకుంటూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలను కూడా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో పాడి పశువులు ప్రక్షాదులతో సిరిసంపదలతో అంచలించలేదు ఎదగాలని తల్లి పోచమ్మ చల్లటి కృప ఆశీస్సులతో చూడాలని కోరుకుంటున్నాము అన్నారు. అనంతరం జిన్నారం మాల పోచమ్మ గుడి నిర్మాణ కార్యనిర్వాన నాయకులు ఏర్పుల లింగం, జోగు వెంకటేష్, తోట నర్సింగరావు, ఏర్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ జిన్నారం మండల



కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా మహిమగల పోచమ్మ తల్లి పాత గుడిని తొలగించి నూతనంగా గుడిని నిర్మిస్తున్నాము, పురాతనమైనటువంటి మహిమగల పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి అధిక సంఖ్యలో విరాళాలు అందించి గుడి నిర్మాణానికి పోచమ్మ తల్లి కృపకు పాత్రులు కావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.రాష్ట్ర నాయకులు జిన్నారం జి.వెంకటేశం గౌడ్, మాజీ ఎంపిటిసి గుట్ట మీది శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి మంద రమేష్, బండి శ్రీకాంత్ గౌడ్, బ్రహ్మేందర్ గౌడ్, బ్రహ్మేందర్ గౌడ్,చంద్రారెడ్డి ఏర్పుల లింగం, తోట నర్సింగరావు, జోగు వెంకటేష్, ఏర్పుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏడబిడ్ గ్రామంలోని మల్లన్న దేవాలయంలో హుండీ లెక్కింపు

ఏడబిడ్ గ్రామంలో ఉన్న మల్లన్న దేవాలయంలో ఆదివారం రోజు ఉండి లెక్కింపు చేశారు. ఐదు రోజులలో మల్లన్న దేవునికి వచ్చిన రూపాయలు ఐదు లక్షల మూడువేల తొమ్మిది వందల ఇరవై రూపాయలు మరియు 42 తులాల వెండి మరియు 8 గ్రాముల బంగారం కానుకల ద్వారా రావడం జరిగింది. ఇట్టి



కార్యక్రమంలో ఉండి లెక్కింపు కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, నిమ్మ ఫోదన్న, నల్ల విట్టల్ రెడ్డి, బి ముత్యంరెడ్డి, ఆర్ గంగారెడ్డి, సాయ రెడ్డి, దత్తాత్రి,భూమన్న ప్రవీణ్ రెడ్డి, కండెల సాయినాథ్, సుధాకర్ యాదవ్, విట్టల్ యాదవ్,పూజారి గుల్ల ఆశన్న మరియు గంగన్న యాదవ్, పూజారి ముథోల్ తాలూకా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్ యాదవ్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## డా.కేర్ హోమియోపతి ఉచిత వైద్య శిబిరం.



హైటెక్ సిటీ కాలనిలో డాక్టర్ కేర్ హోమియోపతి వారు నిర్వహించిన ఉచిత వైద్య సదస్సుకు హాజరైన మార్నింగ్ వాకర్స్ మరియు కాలనీ ప్రజలు. ఈ కార్యక్రమంలో డా.వినయ్ పరశు రామ్ గారు కాలని వాసులకు కొన్ని రకాల పరీక్షలు నిర్వహించారు మరియు దీర్ఘకాలిక వ్యాధుల గురించి అవి హోమియోపతితో ఎలా నయం అవుతాయి అనే అంశం పై అవగాహన కల్పించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు డాక్టర్ కేర్ సిఎండి:ఏ ఎమ్ రెడ్డి సార్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన హైటెక్ సిటీ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ హనుమంత్ రావు సార్ , డాక్టర్ కేర్ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాకర్స్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్ గారు, ప్రత్యేక అతిథి, మంచిర్యాల కంటెస్టెంట్ ఎం.ఎల్.ఎ వెరబెల్లి రఘునాథ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు ఆటలలోనూ ఆకాంక్షలు సాకారం చేసుకుంటున్న జీడిమెట్ల రావుస్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు

జీడిమెట్లలోని రావుస్ పాఠశాల విద్యార్థులు విద్యలో మాత్రమే కాకుండా, క్రీడల్లోనూ తమ ప్రతిభను నిరూపిస్తున్నారు. ఎక్కడైనా క్రీడా పోటీలు జరిగినా, ఆ వేడుకల్లో వీరు తప్పనిసరిగా పాల్గొంటారు. క్రీడల పట్ల వీరిలో ఉన్న ఆసక్తి మరియు మక్కువ ప్రత్యేకంగా చెప్పుకోదగినది. రావుస్ ఇంటర్నేషనల్ పాఠశాలలోని పిఈటి సార్, ఆర్చరీ సార్, మరియు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో పాల్గొనడానికి నిరంతరం ప్రోత్సహిస్తున్నారు. క్రీడల ప్రాముఖ్యతను విద్యార్థులకు అర్థమయ్యేలా చేసి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నారు. ప్రతి చిన్న విజయాన్ని గుర్తించి, మరింతగా కృషి చేయడానికి ప్రేరణనిస్తున్నారు.

**తల్లిదండ్రుల ఆనందం:-**

విద్యార్థుల క్రీడా ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించడం, వారి భవిష్యత్తు అభివృద్ధికి దారి చూపుతుందని విశ్వసిస్తున్నారు. పిల్లలు సాధిస్తున్న విజయాలు, వారి కృషి వెనుక ఉన్న ఉపాధ్యాయుల



సహకారాన్ని మరింతగా విలువైనదిగా మారుస్తున్నాయి. విద్యార్థులు రోజూ కఠిన సాధన చేస్తూ, తమ లక్ష్యాలను చేరుకోవడానికి శ్రమిస్తున్నారు. క్రీడల్లో విజయం సాధించడం కోసం సమయం వెచ్చించి, క్రమశిక్షణతో ముందుకు సాగుతున్నారు. ఇది ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. జీడిమెట్ల రావుస్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు కేవలం పుస్తకాల్లోనే కాదు, క్రీడా మైదానంలోనూ తమ సత్తాను చాటుతున్నారు.

## బిఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కొండ బత్తిని గంగాధర్

భారతీయ మజ్దూర్ సంఘ జిల్లా సమావేశం శనివారం స్థానిక మేరు సంఘ భవనం జగిత్యాలలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర సంఘటన కార్యదర్శి బిఎంఎస్ రామ్మోహన్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బిఎంఎస్ స్థాపించి 70 సంవత్సరాలలోసాధించిన ఘన విజయాల గురించితెలుపుతూ



కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటుందని. బీడీ కార్మికులు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల గురించి తెలిపారు ఇట్టి సమావేశంలో బీడీ కార్మిక సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు మోత్కూరి సుధీర్ కుమార్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్. తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఏదులాపురం సత్యనారాయణ మరియు30 మంది కార్మికులు పాల్గొని కొండ బత్తిని గంగాధర్ ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పోలింగ్ విధులపై నోడల్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి : కలెక్టర్

జగిత్యాల జిల్లా ఎమ్మెల్సీ పోలింగ్ విధులపై నోడల్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ నెల 26న ఉదయం 8 గంటలకు



ప్రిసైడింగ్ అధికారులు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోని పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ బాక్స్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని, సంయమనంతో సమర్థవంతంగా విధులు

## పాలు అమ్ముతూ కనిపించిన మల్లారెడ్డి



మాజీ మంత్రి మల్లారెడ్డి స్కూటర్పై ఎక్కి పాలు అమ్ముతూ కనిపించారు. మేడ్చల్ జిల్లా బోడుప్పల్లో ఆదివారం నిర్వహించిన ఓ కార్యక్రమానికి వెళ్లారు. అక్కడ పాల డబ్బాలతో కనిపించిన ఓ స్కూటర్ను చూడగానే మల్లారెడ్డి తన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం ఎంతో ఆనందంతో స్కూటర్ పై నుంచి దిగి ఆ పాల బండి యజమానికి షేక్ హ్యాండ్ ఇచ్చారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## జన జాతరను తలపించిన స్వదేశీ మేళా.

**-ముగింపు రోజున భారీ ఎత్తున ప్రజల రాకతో కిటకిటలాడిన స్వదేశీ మేళా స్టాళ్ల ల్లు".**

**-స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం ఆరు రోజులు కొనసాగిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్....**

**-ఆకట్టుకున్న సెమినార్లు, సంగీత విభావరి, సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన**



స్వదేశీ సంస్థలు , వస్తు ఉత్పత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం అంబేద్కర్ స్టేడియంలో గత ఆరు రోజులుగా నిర్వహించిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ నెల 11 వ తేదిన ఉద్యోగ మహోత్సవ్ జాబ్ మేళాతో , దాదాపు 210 స్వదేశీ వస్తు ప్రదర్శన స్టాల్స్ తో స్వదేశీ మేళా వైభవంగా ప్రారంభమైంది. ప్రతి రోజు ప్రముఖుల తో వివిధ అంశాలతో సెమినార్ ప్రోగ్రాం లు , సాయంత్రం వేళ సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు అలరించి అందర్నీ అకట్టుకున్నాయి. ఆదివారం ముగింపు రోజున జరిగిన సెమినార్ ప్రోగ్రాం కు కాలమ్నిస్ట్, ప్రోమినెంట్ అథార్ భాస్కర్ యోగి , ఉస్మానియా యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కసిరెడ్డి వేంకట్ రెడ్డి ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడారు..1991 లో నాగపూర్ కేంద్రంగా ప్రారంభమై స్వదేశీ జాగ రన్ మంచ్ దేశ సామాజిక , సాంస్కృతిక , ఆర్థిక రంగాల వికాసం కోసం స్వదేశీ పరిజ్ఞానంతో , స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్స హం కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ అని కొనియాడారు. స్వదేశీ బావజా లవ్యాప్తి కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా స్వదేశీ జగరన్ మంచ్ ఎనలేని కృషి చేస్తుందన్నారు. మన సాంస్కృతిక, సామాజిక , ఆర్థిక రంగాల పునర్ వైభవం కోసం స్వదేశీ జాగరణ మంచ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు .

## హైదరాబాద్ నడిబొడ్డున దయనీయ స్థితిలో అభాగ్యురాలు..!

**-ఉస్మానియా దవాఖాన సాక్షిగా హృదయ విదారక ఘటన**



ఆధార్ కార్డు లేదని దవాఖాన నుండి మహిళకు వైద్యం చేయకుండా గెంటేసిన ఉస్మానియా దవాఖాన సిబ్బంది. మహబూబ్ నగర్ జిల్లా మారేడుపల్లికి చెందిన ప్రమీల భర్త సురేష్ ఆరునెలల క్రితం అనారోగ్యంతో మరణించాడు. భర్త మృతిచెందిన నెల రోజులకే కొడుకు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. తన ఆరేళ్ల కూతురితో హైదరాబాద్ వచ్చిన ప్రమీలకు అనారోగ్యంతో కదలలేని స్థితికి రావడంతో ఉస్మానియా ఆసుపత్రికి వెళ్తే ఆధార్ కార్డు లేదని వైద్యం చేయడానికి నిరాకరించిన సిబ్బంది. ఎక్కడికి వెళ్ళాలో తెలియక ఆసుపత్రి బయట దయనీయ స్థితిలో పడుకొని ఉన్న మహిళ.. ఏం చేయాలో తెలియని చిన్నారి అనూష తల్లిని వడిలో పడుకోపెట్టుకుంది. సహాయం చేసే దాతల కోసం ఎదురుచూస్తున్న మహిళ కనీసం మనుషులమనే విజ్ఞాత మరిచిపోయి ప్రవర్తించిన బాధ్యులైన వైద్యులపై చర్యలు తీసుకొని సిఎం రేవంత్ రెడ్డి సర్కారు స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించాలని పలువురు కోరుతున్నారు.

## లక్షలు, కోట్లు ఉన్నాయని మురిసిపోవద్దు %-% నిజమైన సంపద ఏమిటో తెలుసుకో!



ఈ యుగంలో డబ్బు, ఆస్తి మనిషి విలువను నిర్ణయిస్తున్నాయి. పుట్టినప్పటి నుంచి మరణించే వరకు సంపద కోసం చేసే పరుగులు అనేకం. అయితే, ఎంత లక్షలు, కోట్లు సంపాదించినా చివరికి మిగిలేది ఏమిటో మనం ఎప్పుడైనా ఆలోచించారా?

మనిషి జీవితం అనేది క్షణికం. ఏయెన్ని ఆస్తులు ఉన్నా, ఎంత పేరు ప్రతిష్టలు దక్కినా, చివరకు మృత్యువు ముందు అందరూ సమానమే. మరణం ముందు విలాసవంతమైన బంగ్లాలు, బ్యాంకు ఖాతాల్లోని కోట్ల రూపాయలు, విలువైన కార్లు కూడా పనికి రావు. కేవలం మన కర్మలు, మానవత్వం, నడవడిక, ప్రేమే మనకు గుర్తింపు ఇస్తాయి. సంపదకు మించిన విలువను అర్థం చేసుకోవాలి. డబ్బు అవసరం, కానీ జీవితానికంతా అదే ఉద్దేశం కావద్దు. మనిషి సంపాదించిన విలువలే అసలు సంపద. మానవత్వం, పరులకు సహాయం, నిజాయితీ %-% ఇవే మనం వెళ్ళిపోయిన తర్వాత కూడా మనల్ని గుర్తు చేసుకునే అంశాలు. కాబట్టి లక్షలు, కోట్లు ఉన్నాయని మురిసిపోవద్దు. అవన్నీ నిన్ను మరణం నుండి తప్పించవు. ఒకప్పుడు శాసనాలను రాసిన చక్రవర్తులు, కోట్లకు కోట్లు సంపాదించినవారు కూడా చివరికి ఖాళీ చేతులుతోనే వెళ్లారు. మనం వెళ్లిన తర్వాత కూడా మన తలపుని నిలిపే నిజమైన సంపద, మన మంచితనమే. అనుభవించు, నడిచిపో, కానీ జీవిత విలువను మర్చిపోకు.

# బలవంతంగా తినిపించొద్దు!

చిన్నపిల్లలకు అన్నం తినిపించడం ఒక పెద్ద పని. ఇంట్లో పనులన్నీ చేసుకోవటం ఒక ఎత్తైతే పిల్లలకి అన్నం తినిపించడం ఒక ఎత్తు. ఏదో సమయానికి ఇంత తినిపించాలి కాబట్టి బలవంతంగా నోట్లో పెట్టేస్తారు చాలా మంది తల్లులు. కానీ ఇది మంచి పద్ధతి కాదని చెబుతున్నారు నిపుణులు. అయితే పిల్లలు ఎలాంటి ఆహారం ఇష్టంగా తింటారు? వాటి ద్వారా ఎలాంటి పోషకాలు అందుతాయి? ఆహారాన్ని ఎలా తినిపించాలో తెలుసుకోవాలి. పిల్లల వయస్సుకు తగినట్లుగా వారి శారీరక ఎదుగుదల ఉండాలంటే వారు తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలి. సన్నగా ఉన్నారనో, సరిగ్గా తినడం లేదనో, వారికి ఆకలి లేకపోయినా ఆహారాన్ని అధికంగా తినిపించాలనుకోవడం పెద్దలు చేసే పొరపాటు.

చాలామంది పిల్లలు ఆహారం తినడానికి పేచీ పెడుతుంటారు. ఆహారం నోట్లో పెట్టటానికి నోరు తెరవకపోవడం, నోట్లో పెడుతుంటే తల పక్కకు తిప్పేయడం లాంటివి చేస్తుంటారు. అలా చేస్తున్నారని పిల్లలకు బలవంతాన ఆహారం తినిపించే ప్రయత్నం చేయకూడదు. అలా చేస్తే, వారు ఆహారం పట్ల విముఖతను పెంచుకుంటారు. దీని వలన ఇతర ఆహార సమస్యలు రావొచ్చు.

భోజనానికి ఒక సమయాన్ని నిర్ణయించండి. ప్రతిరోజు ఒకే సమయానికి తినడం వలన పిల్లలకు ఆహారంపై ధ్యాస ఉంటుంది. అలాగే పిల్లలు తినడానికి వారికి కావల్సినంత సమయాన్ని ఇవ్వండి. వారిని తొందరపెట్టడం వలన తిండిపై ఆసక్తి కోల్పోవచ్చు. కొంత సమయం విరామంతో కొత్త ఆహార పదార్థాలు, పండ్లను తినడానికి ఇవ్వండి. మీ పిల్లలకు కొత్త వాటిని ప్రయత్నించడానికి కొంత సమయం అవసరమవుతుంది.



ఎప్పుడూ పెట్టే అన్నం, కూరలు, టిఫిన్లు పెడితే పిల్లలకు వినుగొన్తుంది. రకరకాల వంటకాలను మార్చిమార్చి చేస్తూ, పెడుతూ ఉండాలి. ఒకసారి ఒకరకం చొప్పున కొత్త వాటిని పరిచయం చేయండి. ఒకేసారి అనేక కొత్త ఆహార పదార్థాలను రుచి చూపవద్దు. వారి కోసం కొత్త ఆకృతుల్లో, ఆకర్షణీయమైన రంగులతో ఆహారాన్ని సిద్ధం చేయండి. పిల్లలకంటూ ఇష్టమయిన పదార్థాలు కొన్ని ఉంటాయి. వాటితో రకరకాలయిన ఆహార పదార్థాలు చేసి పెడితే, ఆ రుచి వారికి నచ్చి ఆహారాన్ని ఇష్టంగా తింటారు.

పిల్లలకు పండ్లు, పండ్ల ముక్కలు తినడం బాల్యం నుంచే అలవాటు చేయాలి. ఆహార పదార్థాల మీద జీడిపప్పు, బాదం ముక్కలు, వేరుశనగ పప్పులు వంటి రుచికరమైన పదార్థాలను చేర్చితే ఆ పదార్థాన్ని వారు ఇష్టంగా తింటారు.

అంతేకాకుండా వాటి ద్వారా పిల్లలకు మంచి పోషకాలు అందే అవకాశం ఉంటుంది.

అన్నం తినేముందు పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్స్ లాంటి తీపి పదార్థాలు, చిరుతిళ్ళు ఇవ్వకూడదు. అవి తినడం వల్ల ఆకలి మందగించి, వారు ఆహారం తినలేరు. పిల్లలకు రోజుకు మూడుసార్లు ఆహారాన్ని తినిపించాలి. అన్నం తినలేదని చిరుతిళ్ళు తినిపించకూడదు.

ఒకసారి తినకపోయినా, మరోసారయినా తప్పకుండా తింటారు. పిల్లలకు తేలికగా జీర్ణమయ్యే పోషక పదార్థాలు తినిపించాలి. పిల్లలకు తినిపించే

ఆహార పదార్థాల్లో పోషక విలువలు పుష్కలంగా లభించాలి.

పిల్లలకు మూడేళ్ళు వచ్చేసరికి వారంతట వారే ఆహారం తినే అలవాటు చేయాలి. తల్లి పిల్లల ఆకలిని తెలుసుసుకోగలగాలి. పిల్లలు సులభంగా అందుకునే విధంగా పండ్లు,

ఆరోగ్యకరమైన గింజలను అందుబాటులో ఉంచాలి. పిల్లలు ఆకలి లేదంటున్నప్పుడు తమ పని అయిపోవాలని బలవంతాన తినిపించ కూడదు. ఆకలిగా ఉన్నప్పుడు వారే పేచీ పెట్టకుండా తింటారు. ఆహారం తినిపించేటప్పుడు తల్లి నేర్పుగా, ఓర్పుగా కబుర్లు చెప్తుండాలి. వారు ఆ మాటలు వింటూ అన్నం తినేస్తారు.


పిల్లలకు అందరితో కలిపి అన్నం పెట్టాలి. తోటివారు, పెద్దలు ఏవిధంగా తింటున్నదీ పరిశీలిస్తూ అదేవిధంగా తింటారు. పెద్దల ఆహారపు అలవాట్లే పిల్లలకూ వస్తాయి. అదీకాక పిల్లలు ఎప్పుడూ పెద్దలనే అనుసరిస్తారు కాబట్టి అందరి మధ్య ఉన్నపుడు వాళ్ళ తినే ఆహారాన్ని తినటానికి ఇష్టపడతారు. దీనితో స్వయంగా వాళ్ళే మంచి పోషకాలున్న ఆహారాన్ని తినగలుగుతారు.

ఎల్లప్పుడూ తక్కువ మోతాదుల్లో ఆహారాన్ని ఇవ్వండి. వారు వారి భోజనాన్ని పూర్తి చేసిన తర్వాత ప్రశంసించండి.

తినడానికి ఎలాంటి అంశాలను ఆశ చూపవద్దు. ఇది మంచి పని కాదు. పిల్లలకు ఇష్టం లేని పదార్థాలను తినమని ఒత్తిడి చేయకూడదు. స్వల్పంగా ఆ పదార్థాలు చూపిస్తూ, క్రమక్రమంగా వారు ఆ పదార్థాలను తినే అలవాటు చేయాలి. ఇది సహించదనీ, అది వద్దనీ చాలా పదార్థాలను పిల్లలు తినడానికి ఇష్టపడరు. అయితే అన్ని రకాల ఆహార పదార్థాలను తినకపోతే కలిగే నష్టమేంటో వివరించి చెప్పాలి.

వాటిని తింటే ఎంతో బలమొస్తుందనీ, ఆరోగ్యంగా ఉంటారనీ, వారి మనస్సును దృష్టిలో పెట్టుకుని బోధించాలి. వారికి నచ్చచెప్తూ తినిపించాలే కానీ బలవంత పెట్టకూడదు.

# ఫాస్పరస్ ఎక్కువగా ఉండే మేటి 13 ఆహారపదార్థాలు



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ఫాస్పరస్ చాలా ముఖ్యమైన ఖనిజలవణాలలో ఒకటి మరియు మానవశరీరంలో ఎక్కువ దొరికే ఖనిజలవణాలలో రెండవది. ఇది ఎముకలను మరియు పళ్లను గట్టిగా తయారుచేయటంలో మరియు మీ మెటబాలిజం ప్రక్రియ సజావుగా కొనసాగుతూ ఆహారాన్ని శక్తిగా మారుస్తూ ఉంటుంది. శరీరంలో ముఖ్య అవయవాలైన, మెదడు, గుండె, కిడ్నీలు మరియు కాలేయం అన్నీ సరిగ్గా పనిచేయటానికి ఫాస్పరస్ ఆధారం. ఈ ఖనిజలవణం అస్థిపంజర నిర్మాణంలోనూ, హార్మోన్లు సహజంగా సమతుల్యంగా ఉండేట్లు సాయపడుతుంది. పసిపిల్లల శరీరంలో 0.5 శాతం, పెద్దవారిలో 1 శాతం ఈ ఫాస్పరస్ ఉంటుంది. చిన్నపేగు ఇతర లవణాలతో పోలిస్తే, ఫాస్పరస్ ను సులభంగా పీల్చుకోగలదు. ఫాస్పరస్ లోపం వలన బలహీనమైన ఎముకలు, ఆస్టియోపోరోసిస్, ఆకలిలో మార్పులు, కండరాల నొప్పులు, పళ్ళు క్షీణించటం, ఆందోళన, బరువు తగ్గటం లేదా పెరగటం మరియు ఇతర ఎదిగే సమస్యలు కూడా కలుగుతాయి. సోయాబీన్స్ ప్రొటీన్ మరియు ఫాస్పరస్ కి మంచి వనరు. 1 కప్పు సోయాబీన్స్ లో 1309మిగ్రాల ఫాస్పరస్ ఉండి మీరు రోజూ తీసుకోవాల్సిన ఫాస్పరస్ లో 131 శాతం అందిస్తుంది. సోయాబీన్స్ లో కాపర్, మాంగనీస్, జింక్, కాల్షియం వంటి ఇతర ఖనిజలవణాలు కూడా ఉంటాయి. అవిసె గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీయాసిడ్లు మరియు ఫాస్పరస్ పుష్కలంగా ఉంటాయి. 1చెంచా అవిసె గింజల్లో 65.8మిగ్రాల ఫాస్పరస్ ఉండి మీరు రోజూ తీసుకోవాల్సిన దాంట్లో 7 శాతం పూర్తవుతుంది. మీరు అవిసె గింజల్ని మీ స్మూతీలలో కానీ, సలాడ్ లో కానీ జతచేసుకుని ఫాస్పరస్ ను పెంచుకోవచ్చు. తెల్లబీన్స్ మరియు పెసలు వంటి ధాన్యపుగింజల్లో ఎక్కువ ఫాస్పరస్ మరియు ప్రొటీన్ ఉంటుంది. 1 కప్పు పప్పుధాన్యాలలో 866మిగ్రాల ఫాస్పరస్ ఉంటుంది, ఇది రోజూ తీసుకోవాల్సిన దాంట్లో 87శాతాన్ని పూర్తి చేస్తుంది. పప్పుధాన్యాల్లో పీచుపదార్థం, ఫోలేట్ మరియు పొటాషియం కూడా ఉండి గుండె ఆరోగ్యానికి మంచివి. ఓట్'స్ చాలామందికి ఇష్టమైన బ్రేక్ ఫాస్ట్. అందులో ఉండే ఫాస్పరస్ మరియు పీచుపదార్థం మలబద్ధకాన్ని నివారించి, రక్తంలో చక్కెరస్థాయిలను స్థిరంగా ఉంచి రక్తపోటును నియంత్రిస్తాయి. 1 కప్పు ఓట్'స్ లో 816మిగ్రాల ఫాస్పరస్ ఉండి రోజూ తీసుకోవాల్సిన ఫాస్పరస్ లో 82 శాతాన్ని పూర్తి చేస్తుంది. పింటో బీన్స్ లో ఫాస్పరస్ మరియు పాలీఫినోల్స్ కణుతులు పెరగటాన్ని నిరోధిస్తాయి. ఒక కప్పు పింటో బీన్స్ లో 793 మిగ్రాల ఫాస్పరస్ ఉండి రోజుకి కావాల్సిన 79 శాతం లభిస్తుంది. బాదం పప్పులో ఫాస్పరస్, కాల్షియం, విటమిన్ ఇ, ప్రొటీన్ మరియు ఫైబర్ ఉంటాయి. ఇవి చర్మం మరియు జుట్టు ఆరోగ్యానికి చాలా ముఖ్యం. 23 బాదంపప్పులలో 137మిగ్రాల ఫాస్పరస్ ఉండి రోజువారీ తీసుకోవాల్సిన 14 శాతంను పూర్తి చేస్తుంది. గుడ్లలో ఎక్కువగా విటమిన్లు, ఖనిజలవణాలు ఉంటాయి, అవి ఫాస్పరస్, ప్రొటీన్, విటమిన్ బి2 మరియు ఇతర ముఖ్య పోషకాలు. 1 మధ్యసైజు గుడ్డులో 84మిగ్రాల ఫాస్పరస్ మీరు రోజువారీ తీసుకోవాల్సిన 8 శాతాన్ని పూర్తి చేస్తుంది. పొద్దుతిరుగుడు పువ్వుల విత్తనాలలో ఫాస్పరస్ మరియు విటమిన్ ఇ ఉంటుంది, ఇవి ఫ్రీ రాడికల్స్ విషపదార్థాల నుంచి కణాలను రక్షిస్తాయి. 1 కప్పు పొద్దుతిరుగుడు పువ్వు విత్తనాలలో 304 మిగ్రాల ఫాస్పరస్ ఉండి మీ రోజువారీ తీసుకోవాల్సిన దాంట్లో 30 శాతం పూర్తి చేస్తుంది. ఈ విత్తనాలను మీ ఓట్ మీల్ లేదా స్మూతీలలో జతచేసుకోండి. ట్యూనా చేపలో ఫాస్పరస్, ఒమేగా-3- ఫ్యాటీయాసిడ్స్ పుష్కలంగా ఉండి, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. ట్యూనాలో ఎక్కువ ప్రొటీన్ ఉండి, తక్కువ క్యాలరీలు ఉంటాయి మరియు ఒక క్యాన్ ట్యూనాలో 269మిగ్రాల ఫాస్పరస్ ఉండి 27శాతం మీరు రోజూ తీసుకోవాల్సిన ఫాస్పరస్ ను పూర్తి చేస్తుంది.

# ఈ 10 రకాల ఆహారాలను వండేటప్పుడు, విషపూరితమైనవి మారగలవు !

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన చెఫ్లు (వంటలను చేసే నిష్ణాతులు) చెబుతున్నది ఏంటంటే, మీరు వంట చేసేటప్పుడు తగు జాగ్రత్తలు వహించాలి, అలా కాకుండా మీరు చేసే చిన్న తప్పు - మీ మొత్తం వంటకాన్ని నాశనం చేయగలదు. ఆహారాన్ని వండేటప్పుడు సరైన పద్ధతులను అనుసరించకపోయినా (లేదా) అవసరానికి మించి ఎక్కువగా వండిన కూడా అవి విష పదార్థంగా మారిపోతాయి. అవి ఇలా ఆహారము యొక్క రుచిని ప్రభావితం చెయ్యకపోయినా, మన ఆరోగ్యాలను మాత్రం బాగా ప్రభావితం చేస్తాయి. కొన్ని ఆహార పదార్థాలను వండినప్పుడు అవి విషపూరితం కాగలవు. వాటిని తినడం వల్ల మీరు తాత్కాలికంగా నిరసించినట్లుగా ఉండటం (లేదా) మీ శరీరంలో ప్రతికూల ప్రభావాలను కలుగజేస్తాయి. ఆహారాలను తిరిగి వేడి చేయడము (లేదా) మిగిలిపోయిన ఆహారాలను కొత్త వంటకంగా మార్చటం వల్ల, మీ ఆరోగ్యాన్ని తీవ్రమైన ప్రభావానికి గురి చేస్తాయి. కొన్ని ఆహార పదార్థాలను వండేటప్పుడు అవి విషపూరితంగా మారి, మీ ఉదర సమస్యలు పెంచి, మీకు అస్వస్థతను కలుగ చేస్తాయి కాబట్టి వాటి గూర్చి మీరు క్షుణ్ణంగా తెలుసుకోవలసిన అవసరం చాలా ఉంది. ఈ వ్యాసం అలాంటి వాటికి సంబంధించిన పూర్తి వివరాలను మీ ముందుకు తీసుకువచ్చింది. కాబట్టి, మీరు వంటను ప్రారంభించే ముందు - విషపూరితంగా మారే ఆహారాల జాబితా గురించి ముందుగా తెలుసుకోండి. 1. అన్నము :బియ్యాన్ని కడిగి అన్నంలా వండిన తర్వాత, చల్లబరచడం కోసం మీ గది సాధారణ ఉష్ణోగ్రత వద్ద అన్నాన్ని ఉంచవద్దు. ఎందుకంటే వండిన అన్నము బ్యాక్టీరియాకు నిలయంగా మారే అవకాశం ఎక్కువగా ఉన్నందున, కడుపు నొప్పి కలగడానికి మరియు జీర్ణ సంబంధిత సమస్యలను కలిగించడంలో ప్రధాన కారణం కావచ్చు. కాబట్టి వండిన అన్నాన్ని గాలి చొరబడని ప్రదేశంలో నిల్వ చేసుకోవాలి. 2. వంటనూనె :వంటకానికి ఉపయోగించిన వంట నూనెను మళ్లీ మళ్లీ వేడిచేసి ఉపయోగించడమే మనము చేసే పెద్ద తప్పు. ఈ విధమైన పద్ధతిని అనుసరించడం సరైనది కాదు. ఎందుకంటే మీరు ఒకసారి వినియోగించిన వంట నూనెను మళ్లీ మళ్లీ వినియోగించటం వల్ల అందులో వుండే పోషక విలువలను కోల్పోతుంది అలాగే జీర్ణ సమస్యలకు కూడా కారణం కావచ్చు. 3. బంగాళదుంపలు :వండిన అన్నమును గది ఉష్ణోగ్రత వద్ద ఎలా అయితే నిల్వ చెయ్యకూడదో, అలానే వండిన బంగాళదుంపలను కూడా నిల్వ చేయకూడదు. ఎందుకంటే వాటి మీద బ్యాక్టీరియాలు ఎక్కువగా అస్తి చెందడానికి చాలా ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. 4. కాల్చబడిన రొట్టెముక్కలు :పాక్షికంగా కాల్చబడిన రొట్టెముక్కలను తినడం వల్ల మీ యొక్క ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని మీకు తెలుసా ? కాల్చబడిన రొట్టెల నుండి 'అక్రిలేమైడ్' అనే విషాన్ని విడుదల చేస్తుంది. దీనివల్ల కడుపుకు సంబంధించిన సమస్యలతో పాటు అజీర్ణానికి కూడా కారణం కావచ్చు. 5. మైక్రోవేవ్లో చేసిన పాప్-కార్న్ :మీరు మైక్రోవేవ్లో పాప్-కార్న్ ను తయారు చేసే అలవాటు గానీ ఉంటే మీరు దాన్ని ఖచ్చితంగా మానుకోండి. ఎందుకంటే మైక్రోవేవ్ పాప్-కార్న్లో పెర్ఫ్యులోరోక్టానిక్ యాసిడ్ను కలిగి ఉంటుంది. అది చాలా ప్రాణాంతకమని పలు పరిశోధనల్లో ప్రజలు కాబడింది. ఇది క్యాన్సర్ను కలిగి చేయడమే కాకుండా ఇతర వ్యాధులను కలుగజేసేవిగా కూడా ఉంటుంది. 6. నైట్రేట్ కూరగాయలు :నైట్రేట్లను అధికంగా కలిగి ఉండే పాలకూర, బీట్రూట్ వంటి కూరగాయలను వేడి చేసి వండేటప్పుడు విషపూరిత గా మారవచ్చు. ఈ కూరగాయలను మళ్లీ వేడి చేసేటప్పుడు ఈ ఆహారమును విషతుల్యం చేసే 'క్యాన్సినోజెనిక్' లక్షణాలను విడుదల చేస్తాయి, ఇది మీ ఆరోగ్యానికి హానిని కలుగజేసేదిగా వుంటాయి. 7. చికెన్ :చికెన్ చాలా చల్లగా ఉన్నప్పుడు (లేదా) ఫ్రిజ్లో ఉంచి శీతలీకరించినట్లయితే, చికెన్లో దాగున్న ప్రోటీన్లు మార్పులకు లోనవుతాయి. రెండో సారి



అదే చికెన్ను మళ్లీ వేడి చేయబడినట్లైతే, అది జీర్ణ సమస్యలను మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు కలిగించడానికి కారణం కావచ్చు. 8. పుట్టగొడుగులు :పుట్టగొడుగుల కూరను వండిన తరువాత, వెంటనే దానిని తినడం మంచిది, అలా ఎందుకో చేస్తారో మీకు తెలుసా? పుట్టగొడుగుల్లో ఉండే ప్రోటీన్లు వెంటనే క్షీణించిపోయి, చెడుగా మార్పుచెంది, మీ కడుపుకు చాలా హానికరంగా మారతాయి. 9. ఎండ్రకాయలు (సముద్రపు పీత) :ఒక ఎండ్రకాయ చనిపోయిన తర్వాత, దానిపై కొన్ని రకాల బాక్టీరియాలు చేరి, విషపదార్థాలను వ్యాప్తిని పెంపొందించుకునేలా వాటి కార్యాచరణను మొదలుపెడతాయి. కాబట్టి, మీరు ఒక ఎండ్రకాయను వంట చేయాలని అనుకున్నప్పుడల్లా, మీరు వంటను ప్రారంభించడానికి ముందు వాటిని వేడి నీటిలో బాగా ఉడికించాలి. మీరు దానిని సరిగ్గా ఉడికించకపోతే, అది జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. 10. గుడ్లు :వండిన కోడిగుడ్లు సూక్ష్మజీవులకు ఆసరాగా మారుతుందని మీకు తెలుసా? అవును ఇది నిజం! మీరు గుడ్లు వేయించిన తర్వాత, ఎక్కువకాలం పాటు వాటిని బయట ఉంచవద్దు, ఎందుకంటే వాటిపై నివసించడానికి వేచి చూస్తున్న బాక్టీరియాలు చాలానే ఉన్నాయి.

# బ్లష్ ని వివిధ రంగుల చర్మం, వివిధ ముఖాలు మరియు చర్మాల పై ఎలా వాడాలో మీకు తెలుసా

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ముఖాన్ని అందంగా అలంకరణ చేసుకొనేటప్పుడు వాడే సౌందర్య సాధనాలలో అతి ముఖ్యమైనది బ్లష్. ఎందుకంటే ఇది ముఖానికి మంచి వెలుగును ఇస్తుంది. చాలా మంది బ్లష్ ని సులభంగా వాడవచ్చుని, బుగ్గల పై అలా రాసుకుంటే సరిపోతుందని భావిస్తారు. బ్లష్ ని చాకచక్యంగా ఉపయోగించడం ద్వారా, మీ యొక్క ఎముకల నిర్మాణం చదును అవుతుంది. ఎదో మేకప్ బ్రష్ ని తీసుకొని, ముఖం పై, బుగ్గల పై ఆలా బ్లష్ ని రాసేసుకుంటే సరిపోతుంది అని అనుకుంటే పొరబడినట్లే. బ్లష్ ని నిర్దిష్టమైన దిశలో బుగ్గలపై ఉపయోగించినప్పుడే, బ్లష్ వాడటం వల్ల కలిగే సత్ఫలితాలు మీకు కనిపిస్తాయి. మీరు బ్లష్ వాడేటప్పుడు, మీ ముఖం యొక్క ఆకారం ఎలాంటిది, మీ చర్మం ఎటువంటిది మరియు మీ చర్మం యొక్క రకం ఏంటి, ఇలా వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మీరు బ్లష్ ని వాడాల్సి ఉంటుంది. మీకు వీటన్నిటి గురించి ఒక నిర్దిష్టమైన అభిప్రాయం ఉన్న తర్వాత బ్లష్ ని సరైన పద్ధతిలో వాడే వెసులుబాటు మీకు దొరుకుతుంది. ఇప్పుడు మనం బ్లష్ ని ఖచ్చితత్వం తో ఎలా వాడాలి? అలా వాడేటప్పుడు చర్మాన్ని, చర్మపు రకాన్ని మరియు ముఖ ఆకారాన్ని ఎందుకు దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం వుంది అనే విషయం తెలుసుకోబోతున్నాం. మీరు ఇప్పుడు ఈ వ్యాసాన్ని చదవడం ద్వారా, మీ యొక్క చర్మ రకం మరియు రంగుని బట్టి ఎలాంటి బ్లష్ ని వాడాలి అనే అవగాహన ఖచ్చితంగా కలుగుతుంది. అది ఎలానో ఇప్పుడు మనం తెలుసుకుందాం. బ్లష్ చేసే ముందు బేస్ రాయాలి :మీరు మీ ముఖానికి బ్లష్ ని రాసుకొనే ముందు కొన్ని మూలలను అసలు మరచిపోకూడదు. మొదట పౌండేషన్ రాసుకోవాలి. ఆ తర్వాత కన్సీలర్ ని, ఆ తర్వాత బ్రాంజెర్ ని రాసిన తర్వాత చివరిగా బ్లష్ ని రాయాలి. ఈ ప్రక్రియ అంతా పూర్తయిన తర్వాత కళ్ళకు మేకప్ వేసుకోవాలి. మొదట ఐ బ్రౌ, ఆ తర్వాత ఐ షాడో, ఆ తర్వాత ఐ లైనర్ చివరిగా మస్కారా రాయాలి. వీటన్నింటిని ఇలా క్రమ పద్ధతిలోనే ఎందుకు రాసుకోవాలి అనే అనుమానం మీకు కలిగిందా ? ఇలా రాసుకోవడం ద్వారానే, మీ యొక్క మేకప్ చాలా ఖచ్చితత్వంతో ఉంటుంది మరియు మీరు అనుకున్న విధంగానే మీ యొక్క అందం ఆకర్షింపబడే విధంగా ఉంటుంది. పొడిగా ఉండే బ్లష్ :మీరు గనుక పొడిచేసి బ్లష్ ని గనుక వాడుతున్నట్లైతే, అటువంటి సమయంలో మధ్యరకంగా ఉండే మెత్తటి బ్రష్ ని వాడాలి. చాలా మృదువుగా మీ బుగ్గల పై దానితో రాయాలి. మీరు మీ బుగ్గల పై రాసుకున్నప్పుడు బ్రష్ కి పొడి గనుక అధికంగా ఉన్నట్లైతే, దానిని కొద్దిగా అలా తట్టి తీసివేయాలి. ఆ తర్వాత ఒక శుభ్రమైన బ్రష్ ని తీసుకొని బాగా కలపాలి. ముఖం పై ఉన్న వెంట్రుకలకు అనుగుణంగా క్రిందకి జరుపుతూ మృదువుగా మీ చర్మం ఉపరితలం పై రాయాలి. ద్రవరూపం లో ఉండే బ్లష్ :మీరు గనుక క్రీమ్ లేదా జెల్ రూపంలో ఉన్న బ్లష్ ని గనుక వాడుతున్నట్లైతే, మీ వేలి పై కొద్దిగా ఆ ద్రవాన్ని తీసుకొని, మీ బుగ్గలపై సరైన పద్ధతిలో రాసుకోవాలి. మీరు సహజంగా సాధారణంగా కనపడాలని భావిస్తున్నట్లైతే బ్లష్ బ్రష్ ని వాడటం మంచిది. క్రీమ్ బ్లష్ ని వాడే సమయంలో ఉత్తమమైన ఫలితాల కోసం క్రీమ్ పౌండేషన్ రాసుకోవడం మంచిది. బ్లష్ ఎక్కువగా ఉన్నట్లైతే దానిని టిష్యూ పేపర్ తో తీసివేయండి :మీరు గనుక మరీ ఎక్కువ మోతాదులో బ్లష్ ని రాసుకున్నట్లైతే, దానిని మీరు తగ్గించుకోవాలని భావిస్తున్నట్లైతే, ఆ సమయంలో దాని పై పొడి ని అస్సలు రాయకండి. ఇలా చేయడం ద్వారా మీ ముఖం కాంతి విహీనం అవుతుంది. ఇందుకు బదులుగా ఒక టిష్యూ పేపర్ ని తీసుకొని అధికంగా ఉన్న బ్లష్ క్రీమ్ ని తీసి వేయాలి. క్రీమ్ బ్లష్ వాడినప్పుడు ఇలా చేయాలి. ఒకవేళ పొడి బ్లష్ వాడినట్లైతే మీ ముఖానికి వ్యతిరేక దిశలో టిష్యూ పేపర్ ని పట్టుకొని ఒక స్పాంజ్ ఉపయోగించి అక్కడ తడవండి. ఇలా చేయడం ద్వారా అధికంగా ఉన్న బ్లష్ టిష్యూ పేపర్ పై పడుతుంది. వివిధరకాల ముఖ ఆకారాల కోసం బ్లష్ ఎలా వాడాలి :1. హృదయాకారంలో ఉండే ముఖం :మీ ముఖం గనుక బుగ్గ దగ్గర ఎముకులు బాగా కనపడుతూ, గడ్డం దగ్గర సన్నగా గనుక ఉంటే, మీ ముఖం హృదయాకారంలో ఉన్నదని అర్థం. అటువంటి సమయంలో పై నుండి మీ బుగ్గల వరకు, మీ కంటి క్రింద నుండి బుగ్గల వరకు బ్లష్ ని రాసుకోండి. ఈ సమయంలో బ్రష్ ని సి ఆకారంలో తిప్పండి. మృదువుగా బ్రష్ ని ఉపయోగించి మీ కంటి క్రింది భాగంలో రాసుకుంటూ ఎప్పుడైతే బుగ్గల ఎముక వద్దకు వస్తారో, అటువంటి సమయంలో కొద్దిగా ఒత్తిడిని పెంచండి. మరీ ఎక్కువగా అయితే అస్సలు రాసుకోకండి. 2. గుండ్రటి ముఖం :ఇక్కడ మనం గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే, బుగ్గలకు పక్కన అస్సలు ఈ బ్లష్ ని రాసుకోకూడదు. ఇలా రాసుకోవడం వల్ల మీ ముఖం మరింత గుడ్రంగా కనపడుతుంది. దీనికి బదులు మీ బుగ్గలు ఎక్కడైతే తక్కువగా ఉంటాయో, అక్కడ బ్రష్ ఉపయోగించి రాసుకోండి. ముఖ్యంగా బుగ్గ ఎముకుల క్రింది భాగంలో రాసుకోవడం వల్ల, మీ ముఖానికి మరింత అందం పెరుగుతుంది. 3. గుడ్డు ఆకారంలో ఉండే ముఖం :మీకు గనుక పొడవాటి ముఖం ఉంటే, బుగ్గల ఎముకలు బాగా కనపడుతుంటే, సన్నని గడ్డం కనుక ఉంటే మరియు సన్నని నుదురు కూడా ఉంటే మీది గుడ్డు ఆకారంలో ఉన్న ముఖం అని అర్థం. ఇటువంటి సమయంలో మీరు పొడి రూపంలో ఉన్న బ్లష్ ని, మేకప్ బ్రష్ ని ఉపయోగించి వాడాలి. అధికంగా పొడి గనుక ఉంటే దానిని తీసివేయండి. ముఖ్యంగా బుగ్గ ఎముకలు ఉన్న ప్రాంతంలో బ్రష్ తో బాగా పూసుకోండి. ఆ తర్వాత అక్కడి నుండి చెవి క్రింది వరకు అనండి. ఆ తర్వాత అలా ముఖం పై వరకు వెళ్ళండి. కళ్ళు వెనకటి భాగంలో పైన బ్లష్ ని కొద్దిగా వాడండి. 4. దీర్ఘచతురస్రాకార ముఖం :మీ నుదురు, బుగ్గలు మరియు దవడ భాగం ఒకే వెడల్పులో గనుక ఉంటే, అటువంటి సమయంలో మీ ముఖం దీర్ఘచతురస్రాకార లో ఉందని అర్థం ఇటువంటి సమయంలో మీ బుగ్గల పై బ్లష్ ని రాసుకోండి. అక్కడ మొదలు పెట్టిన తర్వాత అలా మీ ముక్కు వరకు రాసుకొని ఆ తర్వాత మీ కంటి వెనుక భాగం వరకు వెళ్ళండి. అంతేకాకుండా బ్లష్ ని నుదిటి పై మరియు కనుబొమ్మల పక్కన కూడా కొద్దిగా రాసుకోండి. 5. చదరపు ముఖం :మీ పక్కలు నేరుగా ఉండి, మీ దవడ భాగం చదునుగా ఉంటే, మీ ముఖం చదరపు ఆకారంలో ఉందని అర్థం. ఇటువంటి సమయంలో క్రీమ్ బ్లష్ ని మీ బ్రష్ కి రాసి మృదువుగా మీ ముఖం పై రాయండి. అందుకు సంబంధించిన రంగు మొత్తం బ్రష్ కి బాగా పట్టేలా చూడండి. ఆ తర్వాత బ్రష్ ని బుగ్గ ఎముకలపై పై నుండి క్రిందకు అంటూ రాయండి. కనుబొమ్మల దగ్గర నుండి ముక్కువరకు కూడా రాయండి. కను రెప్పలకు మరియు పెదాలకు కూడా చాలా కొద్దిగా మాత్రమే బ్లష్ ని రాయండి. ఎక్కువగా అస్సలు రాయకండి. వివిధ రకాల చర్మ రంగుల కోసం ఏ బ్లష్ రంగులు వాడాలి :1. తెల్లగా గనుక మీ చర్మం రంగు ఉంటే :లేత ఎరుపు రంగు, ప్లమ్ మరియు పీచు రంగు వాడటం మంచిది. ఈ రంగులు తెలుపు రంగు చర్మానికి బాగా నప్పుతాయి. ఎందుకంటే, ఆ రంగు చర్మంపై సహజంగా కనిపిస్తాయి. లేత ఎరుపు రంగు మీ యొక్క బుగ్గలకు అవసరమైన అందాన్ని ఇస్తుంది. ప్లమ్ కూడా మీ యొక్క తెలుపు రంగు చర్మంపై పై సహజంగా కనిపిస్తుంది మరియు మంచి అందాన్ని ఇస్తుంది. 2. చామన ఛాయ రంగులో చర్మం ఉంటే :ఆప్రికాట్ మరియు మౌవే వంటి ఖచితతత్వమైన రంగులు, చామన ఛాయా కలిగిన చర్మానికి బాగా నప్పుతాయి. ఆప్రికాట్ వాడటం వల్ల ఒకలాంటి వెచ్చదనం వస్తుంది. అదే మౌవే వాడితే ఒక తెలియని అందాన్ని బయటపెడుతోంది. ఆలివ్ రంగు చర్మం ఉన్నవారికి, గులాబీ రంగు బాగా ఉంటుంది. గులాబీ రంగు అనేది మధ్యరకానికి చెందినది. ఇది మరీ ఎక్కువ కాంతి వంతంగా ఉండదు. కాంస్యం రంగు మీ ముఖానికి వెచ్చదనాన్ని మరియు వెలుగుని ఇస్తుంది. వ్యక్తులకు ఎవరైతే ఆలివ్ రంగు చర్మ ఉంటుందో అటువంటి వారు సహజంగానే అందంగా కనిపిస్తారు మరియు ఇలా చేయడం ద్వారా వారిని





సోమవారం17-02-2025

ప్రజా క్షేత్రం



# ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'డార్క్ నైట్'

"ప్రస్తుతం థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న చిత్రాలను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. ముఖ్యంగా యువత బాగా చూస్తున్నారు. ఆ నేపథ్యంలో రూపొందిన 'డార్క్ నైట్' చిత్రం టీజర్ బాగుంది" అని డైరెక్టర్ వీవీ వినాయక్ పేర్కొన్నారు. హీరోయిన్ పూర్ణ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'డార్క్ నైట్'. జీఆర్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ మూవీలో విధార్థ్, త్రిగుణ్ (అదిత్ అరుణ్), సుభాశ్రీ రాయగురు, రమా ఇతర పాత్రలు పోషించారు. పటోళ్ల వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించారు. ఈ సినిమా టీజర్‌ని వీవీ వినాయక్ విడుదల చేసి, మాట్లాడుతూ%-%"మా ప్రాంతం నుంచి వచ్చిన సురేష్ రెడ్డిగారు 'డార్క్ నైట్' చిత్రంతో నిర్మాతగా పరిచయమవడం సంతోషంగా ఉంది. ఈ సినిమా విజయంతో ఆయన మరిన్ని చిత్రాలు తీసి, తెలుగు పరిశ్రమలో ప్రముఖ వ్యక్తిగా నిలబడాలని ఆశిస్తున్నాను" అన్నారు. "ఎమోషనల్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రం 'డార్క్ నైట్'. జీఆర్ ఆదిత్య ఆద్యంతం ఊహించని ట్విస్ట్‌లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసేలా ఈ సినిమాని మలిచాడు. మార్చిలో సినిమా విడుదలకు సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు సురేష్ రెడ్డి కొవ్వూరి. ఈ చిత్రానికి సంగీతం: మిస్కిన్, కెమేరా: కార్తీక్ ముత్తుకుమార్.




# అందం వెన్నెల ఈ కోమలి..

రుక్సార్ ధిల్లాన్ ప్రధానంగా తెలుగు, హిందీ, కన్నడ చిత్రాలలో కథానాయకిగా నటిస్తుంది. అందం, అభినయంతో ప్రేక్షకులను ఫిదా చేస్తుంది. తెలుగు ఎక్కువ సినిమాల్లో కనిపించింది. వీటిలో కొన్ని విజయాన్ని అందుకున్నాయి. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన ఫొటోలతో కుర్రాళ్లను ఫిదా చేస్తుంది ఈ బ్యూటీ. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. 12 అక్టోబర్ 1993న లండన్‌లో పంజాబీ సంతతికి చెందిన కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ రుక్సార్ ధిల్లాన్. యూకేలో పుట్టినప్పటికీ గోవాలో పెరిగింది. ఈ ముద్దుగుమ్మ కుటుంబం ఇప్పుడు కర్ణాటకలోని బెంగళూరులో స్థిరపడింది.ఇండియాలోనే ఓ ప్రముఖ కళాశాల నుంచి ఫ్యాషన్ డిజైన్‌లో డిగ్రీ పట్ట పొందింది అందాల తార రుక్సార్ ధిల్లాన్. 2016లో రన్ ఆంటోనీతో సినీరంగ ప్రవేశం చేసింది. 2017లో ఆకతాయి అనే సినిమాతో తెలుగు చలనచిత్రం అరంగేట్రం చేసింది. ఆ తర్వాత నేచురల్ స్టార్ నాని కృష్ణార్జున యుద్ధంలో హీరోయిన్?గా తన నటనతో పాటు తన అందంతోనూ ఆకట్టుకుంది ఈ బ్యూటీ. ఆ తర్వాత అల్లు శిరీష్ హీరోగా నటించిన ఏబీసీడీ అనే సినిమాలో చేసింది.



# సొంతూరినే మర్చిపోతావా..
# రష్మికపై కన్నడ ఫ్యాన్స్ ఫైర్!

నేషనల్ క్రష్ రష్మికపై కర్ణాటక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పుట్టిన ఊరిని మర్చిపోయావంటూ ఆమెపై మండిపడుతున్నారు. దీనికి కారణం 'ఛావా' ప్రమోషన్స్ ఈవెంట్‌లో రష్మిక చేసేన వ్యాఖ్యలే. విక్కీ కౌశల్, రష్మిక జంటగా నటించిన హిందీ చిత్రం 'ఛావా'. ఈ మూవీ ఈ నెల 14న విడుదలై హిట్ టాక్‌తో దూసుకెళ్తుంది. రిలీజ్‌కి ముందు ముంబైలో జరిగిన ఓ ఈవెంట్‌లో రష్మిక పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాను హైదరాబాద్ నుంచి వచ్చానని చెప్పింది. ఈ వ్యాఖ్యలు కర్ణాటకలో చర్చకు దారీ తీశాయి. పుట్టిన ప్రాంతం(కర్ణాటక) పేరు చెప్పడానికి రష్మికకు వచ్చిన సమస్య ఏంటంటూ కన్నడ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటకలోని కొడగు జిలా విరాజ్ పేట రష్మిక జన్మస్థలం. కిరిక్ పార్టీ అనే కన్నడ సినిమాతో ఆమె చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. 'ఛలో'తో తెలుగులోకి అడుగుపెట్టింది. గీత గోవిందం సినిమాలో సూపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత టాలీవుడ్‌లో వరస సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్ లిస్ట్‌లోకి చేరిపోయింది. పుష్ప చిత్రంతో నేషనల్ క్రష్‌గా మారింది. అయితే ఛావా ప్రమోషనల్ ఈవెంట్‌లో తన సొంతూరు హైదరాబాద్ అన్నట్లుగా మాట్లాడడంతో కన్నడ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. సోషల్ మీడియా వేదికగా తమ అసంతృప్తిని తెలియజేస్తూ రష్మికను ట్రోల్ చేస్తున్నారు. వరుస హిట్లు వచ్చే సరికి సొంతూరును మర్చిపోవడం సరైన పద్ధతి కాదంటూ ట్వీట్స్ చేస్తున్నారు. కాగా, గతంలోనూ రష్మికపై ఇలాంటి ట్రోలింగే జరిగింది. పుష్ప రిలీజ్ సమయంలో తన తొలి సినిమా కిరిక్ పార్టీ నిర్మాణ సంస్థ పేరును చెప్పకుండా...'పేపర్లో వచ్చిన తన ఫొటో చూసి ఓ నిర్మాణసంస్థ తనకు హీరోయిన్‌గా అవకాశం ఇచ్చింది' అని రష్మిక చెప్పడంతో నెటిజన్స్ ఫుల్ ఫైర్ అయ్యారు. అవకాశం ఇచ్చిన నిర్మాణ సంస్థ పేరు చెప్పడానికి కూడా ఇష్టపడడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్మిక నటించిన సినిమాలను బ్యాన్ చేయాలంటూ అప్పట్లో ట్వీట్స్ చేశారు. మళ్లీ చాలా రోజుల తర్వాత రష్మిక ట్రోలింగ్‌కి గురైంది. దీనికి ఈ నేషనల్ క్రష్ ఎలా స్పందిస్తుందో చూడాలి.



# కొల్లగొట్టినాదిరో..
# వచ్చేది ఎప్పుడంటే...

పవన్ కల్యాణ్ హీరోగా రాబోతున్న పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీరమల్లు' ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశలో ఉంది. 50 శాతం చిత్రీకరణ క్రిష్ చేయగా, ప్రస్తుతం మిగతా భాగాన్ని జ్యోతి కృష్ణ పూర్తి చేస్తున్నారు. ఏఎం రత్నం సమర్పణలో ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. నిధిఅగర్వాల్ కథానాయిక. బాబీ దేవోల్ విలన్‌గా కనిపించనున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే మొదటి పాట విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు రెండో పాటను విడుదల చేయడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. "కొల్లగొట్టినాదిరో.." అంటూ సాగే లవ్ సాంగ్‌ను ఈ నెల 24న విడుదల చేయనున్నట్లు ప్రేమికుల రోజు సందర్భంగా చిత్ర బృందం ప్రకటించింది. ఈ మేరకు విడుదల చేసిన పోస్టర్‌లో పవన్ – నిధీ రొమాంటిక్ లుక్‌లో చూడముచ్చటగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో పవన్ యోధుడిగా కనిపించనున్నారు. పంచమి అనే యువరాణిగా నిధి కనువిందు చేయనుంది. ఈ సినిమా రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగం 'హరి హర వీరమల్లు పార్ట్–1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో మార్చి 28న విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# పుష్ప ఓ కథ కాదు..
# విజయానికి కారణం ఇదే: నాగార్జున

అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప, పుష్ప 2 చిత్రాలు సృష్టించిన రికార్డుల గురించి అందరికి తెలిసిందే. పుష్ప మూవీ రిలీజ్ అయినప్పుడు టాలీవుడ్‌లో నెగెటివ్ టాకే వినిపించింది. కానీ బాలీవుడ్‌లో మాత్రం తొలి రోజు నుంచే హిట్ టాక్‌తో దూసుకెళ్లింది. ఆ తర్వాత పుష్ప 2 కూడా మన దగ్గర కంటే బాలీవుడ్‌లోనే ఎక్కువ వసూళ్లను రాబట్టించింది. ప్రపంచ వ్యాప్తంగా పుష్ప 2 చిత్రాన్ని ఆదరించారు. విశ్లేషకులు సైతం ఆశ్చర్యపోయేలా 1800 కోట్లకు పైగా కలెక్షన్స్‌ని రాబట్టింది. పుష్ప సీక్వెల్ ఈ స్థాయిలో విజయం సాధించడం వెనక గల కారణాలను సీనియర్ హీరో నాగార్జున వెల్లడించాడు. పుష్ప చిత్రం ఇంత సూపర్ హిట్‌గా నిలవడానికి కారణం కథ కాదని.. పుష్పరాజ్ పాత్రకు దక్కిన ఆదరణనే అని ఆయన అభిప్రాయపడ్డారు. 'పుష్ప రిలీజ్ తర్వాత పుష్పరాజ్ పాత్ర ఒక సూపర్ హీరో పాత్రగా మారాడు. సోషల్ మీడియాలో ఆ పాత్రకు విపరీతమైన క్రేజీ ఏర్పడింది. మీమ్స్, స్పూఫ్‌లోనూ పుష్పరాజ్ ఒక ట్రెండ్ సెట్టర్‌గా మారాడు. అందుకే పుష్ప 2 చిత్రం భారీ విజయం సాధించింది.






Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330